

0933520440
09305978486
09794359502

PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్



Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 226 విశాఖపట్నం, 21 జూన్ 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## వైభవోపేతంగా పూరీ జగన్నాథుడి రథయాత్ర

### లక్షలాదిగా పాల్గొన్న భక్తులు



**భువనేశ్వర్:** ప్రఖ్యాత పూరీ జగన్నాథుని రథయాత్ర మంగళవారం మధ్యాహ్నం ప్రారంభమైంది. జగన్నాథుడి రథయాత్రను చూసేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. విదేశాల నుంచి కూడా అనేక మంది పూరీకి చేరుకున్నారు. పూరీ రథయాత్ర జరిగే వీధులన్నీ ఇసుకేస్తే రాలనంతా భక్తజనంతో కిక్కిరిసిపోయాయి. జై జగన్నాథ్ అంటూ భక్తులు పరవశించిపోయారు. పూరీ వీధులన్నీ జగన్నాథుడి నినాదాలతో మార్మోగుతున్నాయి.

రథాలను భక్తులు జగన్నాథుడి నినాదాలతో లాగారు. ఈ ఊరేగింపునకు నందిఘోష్ (జగన్నాథుడి రథం), తాళధ్వజ (బలభద్రుడిది), దర్పదళన్ (సుభద్ర) రథాలు సిద్ధం చేశారు.కాగా, మంగళవారం ఉదయం జగన్నాథుడు, బలభద్ర, సుభద్ర, సుదర్శనుల విగ్రహాలను రథాలపై ప్రతిష్టించి తర్వాత మంగళహారతి చేపట్టారు. మధ్యాహ్నం

(మిగతా 2లో)

## ఎంత ఖర్చైనా భరిస్తాం: సీఎం జగన్



మట్టి నుంచి గట్టిగా పెరిగిన ఈ మొక్కలు.. మహావృక్షాలై.. రేపు ప్రపంచానికి ఫలాలు అందించాలని ఆకాంక్షించారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి. ప్రభుత్వం గర్వంగా చెప్పుకోదగ్గ బ్రైట్ మైండ్స్.. షైనింగ్ స్టార్, ఫ్యూచర్ ఆఫ్ ఏపీ మనదని ఉద్ఘాటించారాయన. మంగళవారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం కింద టాపర్స్‌ను విజయవాడలో సన్మానించే కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నాం. కరిక్యులమ్

(మిగతా 2లో)

## కూడలి అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సిరిపురం (ద్రోణం రాజు సర్కిల్) కూడలి అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జివియంసి కమిషనర్ సి.ఎం. సాయి కాంత్ వర్మ ఇంజనీరింగ్ అధికారు లను ఆదేశించారు. మంగళవారం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా మూడవ జోన్ పరిధిలోని ద్రోణం రాజు సర్కిల్, బీచ్ రోడ్ లోని ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాలలో పర్యటించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ద్రోణం రాజు కూడలి అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని, కూడలిలో వ్యర్థాలతో తయారుచేసిన విభిన్న ఆకృతులను ఆకర్షణయంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బీచ్ రోడ్ లోని ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను

(మిగతా 2లో)

## బాలికపై 2 ఏళ్లుగా పూర్ణానంద స్వామీజీ అత్యాచారం!

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్వామీజీ రెండు సంవత్సరాలుగా తనపై అత్యాచారం చేస్తున్నారని అనాథ బాలిక ఫిర్యాదు చేయడం సంచలనం కలిగించింది. స్పందించిన పోలీసులు వెంటనే సదరు స్వామీజీని అరెస్ట్ చేశారు. రాజమండ్రికి చెందిన ఓ బాలిక (15) చిన్నవయసులోనే తల్లిదండ్రులను కోల్పోయింది. 5వ తరగతి వరకు చదివించిన బంధువులు విశాఖపట్నంలోని కొత్త వెంకోజీపాలెం దగ్గర ఉన్న జ్ఞానానంద ఆశ్రమంలో చేర్పించారు. ఆవులకు మేత వేయడం, పేడ తీయడం లాంటి పనులు చేసేది.

అర్ధరాత్రి దాటిన తర్వాత ఆ బాలికను స్వామీజీ గదిలోకి తీసుకువెళ్లి అత్యాచారాన్ని పాల్పడేవాడు. ఎదురు తిరగకుండా ఉండేందుకు ఆ బాలిక కాళ్లను గొలుసులతో బంధించేవాడు. నీటిలో రెండు స్పూన్ల అన్నాన్ని మాత్రమే పెట్టేవారు. స్నానం కూడా రెండు వారాలకు ఒకసారే. కాలకృత్యాలు



తీర్చుకోవడానికి కూడా స్వామీజీ అనుమతించేవాడు కాదు.. అన్నీ బకెట్ లోనే కానివ్వమనేవాడు. ఇలా రెండు సంవత్సరాలుగా చిత్రహింసలకు

(మిగతా 2లో)

## విశాఖ బ్రాండ్ ఇమేజ్ ని దెబ్బతీస్తున్న ఎంపీ ఎంవీవీ విశాఖను వీడాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం లోక్ సభ సభ్యుడు ఎంవిపీ సత్యనారాయణ ఇంట జరిగిన కిడ్నాప్ వ్యవహారంపై సిబిఐ, ఈడీల నేతృత్వంలో సమగ్ర విచారణ జరపాలని కోరుతున్నాం. ఎంపీ భార్య, కుమారుడు, సన్నిహితుడైన ఆడిటర్ జీవీ లది అసలు కిడ్నాప్ ఏ కాదని అక్రమ లావాదేవులకు సంబంధించిన సెటిల్మెంట్ అని ఆరోపణలు వస్తున్నాయి. పోలీసుల ద్వారా చెప్పించిన కిడ్నాప్ కథ కూడా పలు అనుమానాలకు అవకాశం కల్పిస్తోంది. దీంతో,ఇప్పుడు ఈ కిడ్నాప్ వ్యవహారాన్ని పక్కదారి పట్టించేందుకు ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ తెలివిగా విశాఖలో వ్యాపారం చేయనని ప్రకటన జారీ చేశారు. సంవత్సరం క్రితం మరో భూమి వివాద సమయంలో ఇటువంటి ప్రకటనే చేసిన ఆయన ఆ తర్వాత సి బి సి ఎం సి చర్చి లాంటి వేల కోట్ల రూపాయల వివాదాస్పద ప్రాజెక్టులను చేపట్టారు. ఇప్పుడు కూడా వ్యూహాత్మకంగా జరిగిన కిడ్నాప్ వ్యవహారాన్ని కప్పిపుచ్చేందుకు మరో మారు విశాఖ



బ్రాండ్ ను దెబ్బతీసే విధంగా ఆయన ప్రకటన చేశారు. విశాఖను వదిలేసి హైదరాబాద్లో వ్యాపారం చేసుకుంటానంటూ విశాఖపట్నం పై అక్కసు వెలగకే ప్రయత్నం చేశారు .

వాస్తవానికి ప్రశాంత విశాఖకే ఎంవీపీ అవసరం లేదు. భూ ఆక్రమణదారుడుగా పోలీస్ కేసులు ఎదుర్కొని జైలుకు వెళ్లి వచ్చిన ఎంవివి సత్యనారాయణ అవసరం విశాఖ కు లేదు. ఆయన కారణంగా విశాఖకు చాలా చెడ్డ పేరు వచ్చింది. ప్రభుత్వ భూములు గడ్డలు స్మశానాలు కబ్జా చేసి ,వివాదాస్పద స్థలాలు సెటిల్ చేసి భవనాలు నిర్మించే వ్యక్తిగా ఆయనకు విశాఖలో చాలా చెడ్డ పేరు ఉంది.కొనుగోలు దారులను క్షోభ పెట్టిన చరిత్ర ఆయనది. ఎంత త్వరగా ఆయన బయటికి వెళ్తే విశాఖకు అంత మేలు జరుగుతుంది. ఎంవివి తనతో పాటు అక్రమాల ఆడిటర్ గా, మనీ లాండరింగ్ కు పాల్పడే వ్యక్తి గా పేరుపొందిన జీవిని కూడా ఇక్కడనుంచీ తీసుకువెళ్తే విశాఖ వాసులు ఇంకా సంతోషిస్తారు. రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారైన డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి విశాఖపట్నం ప్రశాంతంగా ఉందని ఎం వి వి ఇంట జరిగింది చిన్న సంఘటనని స్పష్టం చేశారు. అయితే అందుకు విరుద్ధంగా ఎం వి వి సత్యనారాయణ విశాఖపట్నంలో వ్యాపారం చేయలేనని, గంజాయి తాగిన వారు విజృంభిస్తున్నారని, అధికారుల అలసత్వం కారణంగా గంటల్లో రావాల్సిన బ్లాస్టింగ్ పర్మిషన్ 45 రోజులకు కూడా రాలేదని విమర్శించారు. పరోక్షంగా

(మిగతా 2లో)

## సింహాచలేశుని దర్శించిన స్వరూపానందేంద్ర

### బుధవారం చాతుర్మాస్య దీక్ష కోసం రిషికేష్ కు పయనం
### సెప్టెంబరు 29 వరకు కొనసాగనున్న దీక్ష



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** చాతుర్మాస్య దీక్ష కోసం రిషికేష్ పయనమవుతున్న విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి మంగళవారం సింహాచలం పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. అప్పన్నను దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు. దేవస్థానం అధికారులు స్వరూపానందేంద్ర స్వామికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈఓ భ్రమరాంబ, పండితులు, అర్చకులు స్వరూపానందేంద్రకు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా

(మిగతా 2లో)

## బీజేపీ తోనే గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి

### 9 ఏళ్ల పాలన పై అరకు లో విజయోత్సవ సభలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, దగ్గుబాటి పురంధేశ్వరి





**పాడేరు/అరకు, (విశాఖ సమాచారమ్):** కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ 9 ఏళ్ల పాలనలో గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి దిశగా మారాయని బీజేపీ తోనే గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి సాగుతోంది అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు ,సోమవారం అరకు లో ఆమె 9 ఏళ్ల పాలన మహా సంపర్క అభియాన్ కార్యక్రమంలో పై ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు అధ్యక్షత జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ 528 కోట్ల రూపాయలు కాఫీ అభివృద్ధి, 2000 కోట్ల రూపాయల తో ఏకలవ్య విద్యాలయాలు 515 గ్రామాల అభివృద్ధికి ఇచ్చిన నిధులు 7136 గ్రామాలకు నిధులు ఇచ్చామని, 630 కోట్లు

(మిగతా 2లో)

## నేడు వుడా పార్కులో యోగా దినోత్సవం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలోని వీఎంఆర్‌డీఏ (వుడా) పార్కులో ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు యోగా దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వ సూచనల ప్రకారం నిర్వహిస్తున్నట్లు యోగా కాన్సర్ట్ ట్రస్ట్ కార్యదర్శి ప్రొఫెసర్ డి.వెంకట్రావు తెలియజేశారు.

సుమారు 150 మంది యోగా సాధకులు ఈ కార్యక్రమంలో పాల్గొని యోగా విద్యను ప్రదర్శిస్తారని వారు తెలిపారు.


కావలెను

ఆరిలోవ, జగదాంబ, ద్వారకానగర్, ఎంవీపీ కోలనీ, కలెక్టరేట్ ఏరియా, అక్కయ్యపాలెం, మురళీనగర్, గాజువాక, మర్రిపాలెం, గోపాలపట్నం, కూర్మన్నపాలెం, విశాలాక్షినగర్, మధురవాడ, ఆనందపురం, భీమిలి ఏరియాలకు బిజినెస్ రిపోర్టర్లు కావలెను.

ఆసక్తిగలవారు విశాఖ సమాచారమ్ కార్యాలయాన్ని సందర్శించగలరు
అడ్రస్ : 9-3-16, పిఠాపురం కోలనీ, మద్దిలపాలెం,
విశాఖపట్నం, సెల్: 9393949345

# పవన్ పై కేసులు

ప్రస్తుతం వారాహి యాత్రలో భాగంగా నిర్వహిస్తున్న బహిరంగ సభల్లో పవన్ చెలరేగిపోతున్నారు. మైకందుకోవడం అలస్యం ఊగిపోతున్నారు. ఈ క్రమంలో ప్రత్యర్థులపై చేస్తున్న రాజకీయ విమర్శలు వ్యక్తిగత విమర్శల నడుమ తాజాగా తిరుమలలో శ్రీవాణి ట్రస్ట్ ను కూడా ప్రస్తావించారు పవన్. ఈ ట్రస్ట్ పనితీరుపై విమర్శలు గుప్పించారు.. అవినీతి జరుగుతుందంటూ ఆరోపించారు. దీంతో... వైవీ సుబ్బారెడ్డి ఘాటుగా స్పందించారు.



శ్రీవాణి ట్రస్టు నిధుల వినియోగంపై అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు టీటీడీ ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి. శ్రీవాణి ట్రస్ట్ పై తాజాగా పవన్ కల్యాణ్ చంద్రబాబులు చేస్తున్న వరుస విమర్శలపై స్పందించిన ఆయన... తాజాగా కాకినాడ సభలో పవన్ చేసిన వ్యాఖ్యలను సీరియస్ గా తీసుకున్నట్లు తెలిపారు. ఈ విమర్శలపై బోర్డులో సుధీర్ఘ చర్చ నడిచిందని అన్నారు.

ఇదే సమయంలో రాజకీయ లబ్ధికోసం శ్రీవాణి ట్రస్ట్ పై విమర్శలు చేస్తున్నవారిపై కేసులు కూడా పెడతామని వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పవన్ ప్రస్థావన తీసుకొచ్చిన అయన... తిరుమల పవిత్రతను బోర్డు పారదర్శకతను దెబ్బతీసేలా ఆయన వ్యాఖ్యానించారని వైవీ దుయ్యబట్టారు. పవన్ కళ్యాణ్ పై కేసులు పెట్టే ఆలోచనలో ఉన్నామని తెలిపారు!

అవును... కొందరు రాజకీయంగా టీటీడీని భ్రష్టు పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని.. అలాంటి వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని వైవీ వ్యాఖ్యానించారు. స్వార్థ రాజకీయ కారణాలతో టీటీడీపై పలువురు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారని ఆయన మండిపడ్డారు. ఈ ఆరోపణలని తీవ్రంగా ఖండిస్తున్నామని.. అలయ నిర్మాణాలతో పాటు హిందూ ధార్మిక ప్రచారం కోసం శ్రీవాణి ట్రస్టు ప్రారంభించామని వైవీ స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా... శ్రీవాణి ట్రస్టు నిధుల వినియోగంతో 2445 నూతన ఆలయాల నిర్మాణం చేపడతామని ప్రకటించిన వైవీ సుబ్బారెడ్డి... రూ.4.16 కోట్లతో తిరుమలలో అదనపు లడ్డూ కౌంటర్ల నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించారు.

కాగా... తిరుమల శ్రీవాణి ట్రస్టుకు సంబంధించి పారదర్శకత లేదని రిసిప్టులు ఇవ్వడం లేదని శ్రీవాణి ట్రస్టు నిధులను వైసీపీ నాయకులు దోచుకుంటున్నారని పవన్ కల్యాణ్ ఆరోపించగా... చంద్రబాబు కూడా పవన్ నే ఫాలో అయ్యారు. వెంకన్నకు అపచారం చేస్తే పుట్టగతులు ఉండవని చంద్రబాబు ఘాటు హెచ్చరిక చేశారు. అయితే ఈ వ్యాఖ్యలను టీటీడీ సీరియస్ గా తీసుకుని.. పోలీసు కేసులు పెట్టడానికి సైతం వెనకాడమని తెలిపింది.

# జొన్నవిత్తుల పార్టీ పేరు 'జై తెలుగు'!

**గుత్తు రథం**

ఎన్నికలు సమీపిస్తునా వేల సాదారణంగా కొత్త పార్టీలు పుట్టుకొస్తుండటం సహజం. అయితే అవి పూర్తిగా రాజకీయాల్లో ఉన్న నాయకులనుంచీ పలు ఉద్యమ సంఘాల నుంచి జరుగుతుంటుంటాయి. అయితే తాజాగా ఒక కొత్త పార్టీ తెరపైకి వచ్చింది. ఆ పార్టీ పెడుతున్నది.. ఉన్న పార్టీలో అసంతృప్తితో బయటకు వచ్చిన నేతలో.. లేక ఉన్న అన్ని పార్టీలతోనూ విసిగిన నేతలో కాదు... పార్టీ పెట్టబోతున్నది సినీ గేయ రచయిత!

అవును... సినీ గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ లో కొత్త పార్టీ పెట్టబోతున్నారు. తెలుగు భాష పరిరక్షణ కోసం "జై తెలుగు" పేరుతో రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

నాయకులను ప్రజలను చైతన్య వంతులను చేయడానికే పార్టీని పెడుతున్నట్లు ఆయన తెలిపారు. భాషకు పునఃవైభవం తీసుకురావాలన్నదే తన సంకల్పమని చెప్పారు. తెలుగు భాష పరిరక్షణ అజెండాతో రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తానని తెలిపారు.

బాషా సంస్కృతుల కోసం ఒక ప్రత్యేక మైన రాజకీయ వేదికని ఏర్పాటు చేయాలని తాను సంకల్పించిన విషయం అందరికీ తెలియజేస్తున్నట్లు జొన్నవిత్తుల తాజా ప్రకటించారు. తెలుగు బాషా సంస్కృతి కోసం గొప్ప గొప్ప కార్యక్రమాలు చేయించడం.. వీటికోసం నాయకులు నిలబడేటట్లుగా చైతన్యవంతులుగా చేసేందుకు ప్రధానంగా... ఈ రాజకీయ వేదికని ఏర్పాటు చేస్తున్నట్లు జొన్నవిత్తుల చెబుతున్నారు.

విలువల కోసం ఇటు ప్రజలు అటు రాజకీయ నాయకులు నిలబడి



పనిచేయాలనేది తన సంకల్పమని దీనికోసమే "జై తెలుగు" ఒక హూకాన్ని కూడా రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తన పార్టీ గుర్తు "రథం" అని జొన్నవిత్తుల ప్రకతించారు.

ఈ సందర్భంగా ఈ తెలుగు ప్రగతి రథం పరుగులు పెట్టడంకోసం నాయకులు ప్రజలు పార్టీలను పక్కనపెట్టి కార్యనిర్వహణ దక్షులుగా నిలబడాలని తాను కోరుకుంటున్నట్లు చెప్పడం గమనార్హం!

# వాల్ స్ట్రీట్ జర్నల్ ఇంటర్వ్యూలో మోడీ కీలక వ్యాఖ్యలు!

ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ... అమెరికా పర్యటనకు బయల్దేరే ముందు వాల్ స్ట్రీట్ జర్నల్ కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు కీలక ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా రష్యా - ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత వైఖరిని స్పష్టం చేస్తూనే... స్వాతంత్రం వచ్చిన తర్వాత పుట్టిన తొలి ప్రధాని తానే అని తెలిపారు.

ఉక్రెయిన్ పై ఏడాదికి పైగా రష్యా సాగిస్తున్న దండయాత్ర విషయంలో భారత్ తటస్థ వైఖరి అవలంబిస్తోందంటూ పశ్చిమ దేశాలు ఆరోపిస్తున్నాయి. అయితే ఈ విషయాలపై తాజాగా భారత ప్రధాని మోడీ స్పందించారు. ఈ విషయంలో తామెప్పుడూ తటస్థ వైఖరి అవలంభించలేదని తమెప్పుడూ శాంతివైపే ఉంటామంటూ వ్యాఖ్యానించారు. అనంతరం... భారత్-చైనా సంబంధాలు భారత్-అమెరికా సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.

తాజాగా రష్యా - ఉక్రెయిన్ యుద్ధంపై స్పందించిన మోడీ... అంతర్జాతీయ చట్టాలను ప్రతి దేశం గౌరవించాలని.. దౌత్యపరమైన మార్గాలు చర్చల ద్వారా మాత్రమే వివాదాలను పరిష్కరించుకోవాలి తప్ప యుద్ధంతో కాదని చెబుతూ... తామెప్పుడూ శాంతివైపే ఉంటామని అన్నారు. ఇదే సమయంలో... సమస్య పరిష్కారం కోసం రష్యా ఉక్రెయిన్ దేశాల అధినేతలు పుతిన్ జెలెన్ స్కీతో పలుమార్లు మాట్లాడినట్లు మోడీ గుర్తుచేశారు.

"ద్వైపాక్షిక బంధాలు నిలబడాలంటే.. సరిహద్దు ప్రాంతాల్లో శాంతియుత నిశ్చలమైన పరిస్థితులు చాలా ముఖ్యం. వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవడంపై మాకు విశ్వాసం ఉంది. అదే సమయంలో.. భారత్ తన గౌరవాన్ని సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు సంసిద్ధంగా ఉంది" అని భారత్ - చైనా మధ్య సంబంధాలపై మోడీ స్పందించారు.

ఇదే సమయంలో భారత్ - అమెరికా మధ్య బంధం మునుపటి కంటే మరింత బలంగా ఉందని చెప్పిన మోడీ.. ఇరు దేశాల నేతల మధ్య అమితమైన విశ్వాసం ఉందని అన్నారు.

ఇదే సమయంలో... స్వాతంత్ర్య భారతదేశంలో పుట్టిన తొలి ప్రధానమంత్రిని తానే అని తెలిపిన మోడీ... తన ఆలోచనా విధానాలు ప్రవర్తన అన్నీ దేశ చరిత్ర సంప్రదాయాల నుంచి ప్రేరణ పొందినట్లుగానే ఉంటాయని తెలిపారు. కాగా... ప్రధాని మోడీ నేడు అమెరికా పర్యటనకు బయల్దేరారు. బుధవారం నుంచి ఆయన అమెరికాలో ర్యటించనున్నారు.

| | |
|---|---|
| పంచాంగం | బుధవారం 21-06-2023<br>శోభకృత్ నామ సంవత్సరము<br>ఉత్తరాయణం గ్రీష్మరుతువు<br>ఆషాఢ మాసం |

**తిథి : శు. తదియ ప. 12.30**

**నక్షత్రం : పుష్యమి రా. 11.40**

**వర్జ్యం : ఉ. 06.03 ల 07.49**

## సఖిపై జి-20 సదస్సులో వివరించిన పదో తరగతి బాలిక

విజయనగరం: జిల్లాలోని నెల్లిమర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన పదో తరగతి బాలిక పెద్దమజ్జి సౌభాగ్య మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన జి -20 సదస్సులో మహిళల ఆరోగ్యం, సాధికారిత వంటి అంశాల్లో సఖి ద్వారా విజయనగరం సాధించిన విజయాలను వివరించారు. కమ్యూనిటీ స్థాయిలో, పాఠశాల స్థాయిలో ఆరోగ్య పరమైన అంశాలు, కళాశాల స్థాయిలో జరుగుతున్న సేఫ్ లైఫ్ హెల్త్ క్యాంపింగ్ తదితర అంశాలపై ఈ బాలిక మాట్లాడింది. కిశోర బాలికల విద్య ఆరోగ్యం, నైపుణ్య వికాసం వంటి అంశాలను వివరించేందుకు దేశంలో కేవలం మూడు రాష్ట్రాలకు చెందిన బాలికలకు మాత్రమే ఇందులో పాల్గొనే అవకాశం లభించగా అందులో నెల్లిమర్ల బాలిక కూడా వుంది. జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ఎస్ అందించిన ప్రోత్సాహంతో, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారుల సహకారంతో యీ సదస్సులో సౌభాగ్య పాల్గొంది. కేంద్ర వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ మన్ సుఖ్ మాండవీయ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యూనిసెఫ్ భాగస్వామ్యంతో విజయనగరం జిల్లాలో ఈ కార్యక్రమం అమలు జరుగుతున్న తీరును సౌభాగ్య చక్కగా వివరించి అందరి ప్రశంసలు అందుకుంది.

## వైసీపీ ఎంపీయే ఏపీలో బతకలేమంటున్నారు: టీడీపీ కీలక వ్యాఖ్య

అధికార వైసీపీ ఎంపీయే రాష్ట్రంలో బతకలేమని అంటున్నారని టీడీపీ నేత అచ్చెన్నాయుడు అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న వరుస దాడులపై టీడీపీ నేతలు అచ్చెన్నాయుడు, నక్కా ఆనందబాబు, బోండా ఉమ తదితరులు రాజ్ భవన్ లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిశారు. విద్యార్థి అమర్నాథ్ హత్య ఘటనను ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. విశాఖ ఎంపీ కుటుంబం కిడ్నాప్, మహిళపై దాడుల గురించి గవర్నర్ కు వివరించారు.

అనంతరం అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... తమ అభ్యర్థనపై గవర్నర్ సానుకూలంగా స్పందించారన్నారు. పదిహేను రోజుల వ్యవధిలో రాష్ట్రంలో పదిహేను ఘటనలు జరిగాయన్నారు. అయినప్పటికీ శాంతిభద్రతలు బాగున్నాయని డీజీపీ చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఆర్టికల్ 355 అమలు చేయాలని, శాంతిభద్రతల పర్యవేక్షణకు మణిపూర్ తరహాలో ఏపీలో కూడా అధికారిని నియమించాలని గవర్నర్ ను కోరినట్లు చెప్పారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## వైభవోపేతంగా పూరీ జగన్నాథుడి రథయాత్ర

ఒంటిగంటకు పూరీ రాజు గజపతి దివ్యసింగ్ దేవ్ రథాలపై చెరాపహార(బంగారు చీపురుతో ఊడ్చడం) చేశారు.

ఆ తర్వాత మంగళవారం 3 గంటలకు రథయాత్ర ప్రారంభమైంది. ఈ సాయంత్రం రథాలు గుండిచా మందిరానికి చేరుకోనున్నాయి. జగన్నాథుడు, బలభద్ర, సుభద్రలు తొమ్మిది రోజులపాటు అక్కడే ఉండనున్నారు. ఆ తర్వాత జూన్ 28న తిరిగి పూరీ మందిరానికి చేరుకుంటారు జగన్నాథుడు, బలభద్ర, సుభద్ర.

కాగా, రథయాత్ర నేపథ్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది ఒడిశా ప్రభుత్వం. భక్తులు వచ్చేందుకు వీలుగా 125 ప్రత్యేక రైళ్లను వేసింది. 180 దళాలతో పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ సారి 10 లక్షల మంది వస్తారన్న అంచనాతో ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని చీఫ్ సెక్రటరీ పీకే జెనా తెలిపారు. ఒడిశా పూరీ జగన్నాథ రథయాత్ర సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. జగన్నాథుడి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో ఆరోగ్యం, సుఖ సంతోషాలు నిండాలని ఆకాంక్షించారు.

మరోవైపు, జగన్నాథుడి రథయాత్రను పురస్కరించుకుని ప్రముఖ సైకత శిల్పి సుదర్శన్ పట్నాయక్.. మరో అద్భుత శిల్పాన్ని పూరీ సముద్రతీరం వెంబడి తీర్చిదిద్దారు. 250 కొబ్బరికాయలతో 6 అడుగుల ఎత్తైన జగన్నాథుడు, సుభద్ర, బలభద్రుడి విగ్రహాలకు ప్రాణం పోశారు. వాటి వెనుక జగన్నాథ రథాలను ఏర్పాటు చేశారు. చరిత్రలో దాసియా బౌరి అనే భక్కుడు.. స్వామి వారికి కొబ్బరికాయలు సమర్పించుకున్న ఘట్టానికి గుర్తుగా శిల్పాన్ని తీర్చిదిద్దినట్లు సుదర్శన్ తెలిపారు.

## ఎంత ఖర్చైనా భరిస్తాం: సీఎం జగన్

కూడా మారింది. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం, సీబీఎస్ఈ సిలబస్ అందుబాటులోకి వచ్చింది. ప్రతి విద్యార్థికి ట్యాబులు అందిస్తున్నాం. ప్రతీ విద్యార్థికి డిగ్రీ పట్టా ఉండాలనే తాపత్రయంతోనే.. విద్యా దీవెన, విద్యా వసతి చేపట్టాం. విద్యార్థుల ఫీజుల్ని ప్రభుత్వమే భరిస్తోంది. అత్యుత్తమ కంటెంట్‌తో నాణ్యమైన విద్య అందిస్తున్నాం. విద్యార్థులకు టెక్నాలజీ అందించే ప్రయత్నం చేస్తున్నాం. విదేశాల్లో సీటు తెచ్చుకుంటే ఆ విద్యార్థికి అండగా ఉంటాం. చదువు కోసం ఎంత ఖర్చుకైనా వెనకాడం. మీ జగన్ మామ ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని విద్యార్థులను ఉద్దేశించి స్పష్టం చేశారాయన.

ప్రోత్సాహకాలిలా..

జగనన్న ఆణిముత్యాల పేరుతో ఈ నెల 12 నుంచి వారంపాటు సత్కారాలు నిర్వహించనున్నారు. పదవ తరగతిలో ఫస్ట్ ర్యాంకర్‌కు లక్ష. ద్వితీయ ర్యాంక్ రూ.75 వేలు, తృతీయ ర్యాంక్‌కు రూ. 50 వేలు ప్రోత్సాహకం అందించనుంది ఏపీ ప్రభుత్వం. 42 మందిని ఎంపిక చేసి అందిస్తారు.

**పదో తరగతి విద్యార్థులకు..**

జిల్లా స్థాయి నగదు పురస్కారం: ప్రథమ రూ.50,000, ద్వితీయ రూ.30,000, తృతీయ రూ.15,000, విద్యార్థులు 609 మంది.

నియోజకవర్గ స్థాయి నగదు పురస్కారం: ప్రథమ రూ.15,000, ద్వితీయ రూ.10,000, తృతీయ రూ.5,000, విద్యార్థులు 681 మంది.

పాఠశాల స్థాయి నగదు పురస్కారం: ప్రథమ రూ.3,000, ద్వితీయ రూ.2,000, తృతీయ రూ.1,000, విద్యార్థులు 20,299 మంది.

ఇంటర్ విద్యార్థులకు..

రాష్ట్ర స్థాయి గ్రూపుల వారీగా టాపర్స్‌కు రూ.1,00,000 చొప్పున 26 మంది విద్యార్థులకు ప్రదానం . జిల్లా స్థాయిలో గ్రూపుల వారీగా టాపర్స్‌కు రూ.50,000 చొప్పున 391 మంది విద్యార్థులకు ప్రదానం . నియోజకవర్గ స్థాయిలో గ్రూపుల వారీగా టాపర్స్‌కు రూ.15,000 చొప్పున 662 మందికి ప్రదానం.మొత్తం విద్యార్థుల సంఖ్య: 22,710

ర్యాంకర్లకు సమాన మార్కులతో ఎంతమంది ఉన్నా అందరినీ సత్కరించనున్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి నగదుతో పాటు సర్టిఫికేట్, మెడల్ అందజేస్తారు.

## కూడలి అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పర్యవేక్షించి, పనులు మందకొడుగా సాగుతున్నాయని త్వరతిగతిన పనులు చేపట్టి ఈనెల చివరినాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బీచ్ రోడ్డు కోస్టల్ బ్యాటరీ నుండి అప్పుఘర్ వరకు ప్రధాన కాలువలోని వ్యర్థాలను తీసి రోడ్డుపై ఉంచేస్తున్నారని, దీనివలన ఆ ప్రాంతం విపరీతమైన దుర్వాసన వెదజల్లుతుందని, తీసిన వ్యర్థాలను వెంటనే ఎత్తించాలని అధికారులను ఆదేశించారు. ఆర్కే బీచ్ నుండి ఫామ్ బీచ్ వరకు శాండ్ బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో నిర్వహించాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. బీచ్ లో వ్యర్థాలు అధికంగా కనిపిస్తున్నాయని అవి ఎప్పటికప్పుడే తొలగించాలని ఆదేశించారు. బీచ్ లో ఎన్ని అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ప్లాస్టిక్ ఇంకా కనిపిస్తుందని, ప్లాస్టిక్ నిర్మూలనకు ఆయా ప్రాంతాలలో నిగా ఉంచి చర్యలు చేపట్టాలని, బీచ్ రోడ్ లో రాత్రి పారిశుద్ధ్య పనులు పక్కాగా జరగాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జివియంసి పర్యవేక్ష ఇంజనీర్లు వినయ్ కుమార్, వేణుగోపాల్, జొనల్ కమిషనర్ విజయలక్ష్మి, కార్యనిర్వాహక ఇంజనీర్, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై 2 ఏళ్లుగా పూర్ణానంద స్వామీజీ అత్యాచారం!

గురిచేశాడు. ఈ నెల 13వ తేదీన పనిమనిషి సాయంతో బాధిత బాలిక ఆశ్రమం నుంచి బయటపడింది. విశాఖలో తిరుమల ఎక్స్ ప్రెస్ ఎక్కి తనకు పరిచయమైన ప్రయాణికురాలికి బాధ చెప్పుకుంది. రెండురోజుల క్రితం కృష్ణా జిల్లా కంకిపాడులోని హాస్టల్ లో చేర్చేందుకు ప్రయత్నించింది. అయితే పోలీస్ స్టేషన్ నుంచి లేఖ తీసుకురావాలని వారు సూచించడంతో కంకిపాడు స్టేషన్ కు వెళ్లారు. లేఖను తీసుకొని బాలల సంక్షేమ కమిటీకి ఆ బాలికలను తీసుకువెళ్లగా తాను అనుభవించిన నరకాన్ని వారికి చెప్పింది.

**విజయవాడలో వైద్యపరీక్షలు :** ఆ బాలికను వైద్యపరీక్షల కోసం విజయవాడలోని పాత ప్రభుత్వాస్పత్రికి పంపించారు. పూర్ణానందస్వామీజీపై పోక్సో కేసు నమోదైంది. తన ఆశ్రమానికి సంబంధించిన భూములను కొట్టేయాలని చూస్తున్నారని, వారి కుట్రలో భాగంగానే ఇలా జరిగిందని స్వామీజీ చెప్పారు. తాను న్యాయపోరాటం చేస్తానన్నారు. తమ ఆశ్రమంలో ఉండే బాలిక అదృశ్యమైందని ఆశ్రమ నిర్వాహకులు ఈనెల 15న పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## విశాఖ బ్రాండ్ ఇమేజ్ ని దెబ్బతీస్తున్న ఎంపీ ఎంవీవీ విశాఖను వీడాలి

కాదు ప్రత్యక్షంగానే ఆయన వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో విశాఖలో శాంతిభద్రతలు అడుగంటాయని అధికారులు పనిచేయడం లేదని ఎత్తి చూపారు. నిజానికి అటువంటి వ్యక్తిపై అధికారంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చర్య తీసుకోవాలి.

అయితే కిడ్నాప్ వ్యవహారంలో వాటాల పంపిణీ ఉన్నందున ప్రభుత్వ పెద్దలు కూడా ఆయన జోలికి పోవడం లేదు. పార్టీని ప్రభుత్వాన్ని దెబ్బతీసే విధంగా ఎం వి వి ప్రయత్నం చేస్తుంటే, ఆయనకు అపాయింట్మెంట్ ఇచ్చి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రోత్సహిస్తున్నారు. రాష్ట్ర పోలీసుల ద్వారా ఎం వి వి ఇంటిలో జరిగిన కిడ్నాప్ వ్యవహారం బయటపడే అవకాశాలు లేవు. మిగిలిన రాజకీయ పార్టీలకు విశాఖవాసులకు ఆ విషయం ఇప్పటికే అర్థమైంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన సిబిఐ, ఈడీలు నేరుగా రంగంలోకి దిగి విశాఖ ఎంపీ ఎంవీవి సత్యనారాయణ, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ జి వెంకటేశ్వరావుల భూ వివాదాలు ఆర్థిక లావాదేవులపై సమగ్ర విచారణ జరపాలి. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వీరిద్దరి చేతుల మీదగా జరిగిన అన్ని లావాదేవీలను క్రమంగా పరిశీలించి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. వృద్ధులకు కేటాయించిన హయగ్రీవ భూములను కూడా ప్రభుత్వ పలుకుబడితో అక్రమమార్గంలో ఎం వి వి, జీవీలు కొట్టేశారు. కూర్మన్నపాలెంలో అత్యంత విలువైన స్థలాన్ని 99:1 నిష్పత్తిలో ఎం వి వి వెంచర్ ప్రారంభించారు. క్రైస్తవ భూముల ను కాజేశారు. పోతినమల్లయ్యపాలెం క్రికెట్ స్టేడియం ఎదురుగా ఎంవివి సిటీ లో పలు అక్రమాలు జరిగాయి. వీటన్నింటి పైన విచారణ జరపాలని కోరుతున్నాం. ఎం వీ వీ ఇంట జరిగిన కిడ్నాప్ వ్యవహారంలో అసలైన నిందితులను కూడా అరెస్టు చేయాలని తద్వారా విశాఖలో శాంతిభద్రతలను పరిరక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

## సింహాచలేశుని దర్శించిన స్వరూపానందేంద్ర

స్వరూపానందేంద్ర స్వామి చాతుర్మాస్య దీక్ష ఆహ్వాన పత్రాలను అప్పన్న విగ్రహం వద్ద ఉంచారు. దీక్ష కోసం రేపు(21వ తేదీన) రిషికేష్ బయలుదేరుతున్నారు. జూలై 3వ తేదీన ప్రారంభమయ్యే చాతుర్మాస్య దీక్ష సెప్టెంబరు 29వ తేదీ వరకు కొనసాగుతుందని స్వరూపానందేంద్ర స్వామి తెలిపారు. చాతుర్మాస్య దీక్షకు బయలుదేరే ముందు తమ పీఠం ఆరాధ్య దైవంగా ఉన్న లక్ష్మీ నరసింహస్వామి అనుగ్రహం కోసం సింహాచలం రావడం ఆనవాయితీ అని వివరించారు. చాతుర్మాస్య దీక్ష నిర్విఘ్నంగా కొనసాగాలని అప్పన్నను ప్రార్థించామని తెలిపారు. దీక్షా కాలంలో లోక కళ్యాణార్థం తపస్సు చేస్తామని అన్నారు. శంకరాచార్య విరచిత గ్రంథాలను వేద విద్యార్థులకు బోధిస్తామని పేర్కొన్నారు. శంకర భాష్యంపై అధ్యయనం జరుగుతుందని, రుషులు, సాధువుల సాంగత్యంతో చాతుర్మాస్య దీక్ష కొనసాగుతుందని తెలిపారు. పవిత్ర గంగమ్మకు నిత్యం పూజలు చేస్తామని, రాజశ్యామల ఆరాధన ఉంటుందని, సాధువులకు అన్నదానం, వస్త్రదానం చేస్తామని వివరించారు.

## బీజేపీ తోనే గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి

జల జీవన్ కోసం నిధులు ఇచ్చాము అని ఆమె అన్నారు, విజయనగరం నుండి అరకు మీదుగా రంపచోడవరం వరకు 370 కిలోమీటర్లు రోడ్డు కోసం 1500 కోట్ల రూపాయలు నిధులు ఇచ్చామని తెలిపారు,ప్రధాన మంత్రి అవాస్ యోజన క్రింద 17వేల 150 ఇళ్ళు మంజూరు చేశామని ఆమె అన్నారు ,రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతున్నదని విమర్శించారు గిరిజన ఎస్టీ కమీషన్ చైర్మన్ కుంభ రవి బాబు పై మైనింగ్ కేసులు వున్నా చర్యలు తీసుకోవడం లేదన్నారు, రాబోయే ఎన్నికల్లో బీజేపీ కి మద్దతు తెలపాలని ఆమె కోరారు, ఈ రోజు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొమ్మిది సంవత్సారాల సుపరిపాలన మరియు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు.

ఈ కార్యక్రమానికి అరకు పార్లమెంట్ ఇంఛార్జి కొత్తపల్లి గీత, రాష్ట్ర కార్యదర్శి మఠం శాంతకుమారి, రాష్ట్ర గిరిజన మోర్చా అద్యక్షులు కురుసా ఉమా మహేశ్వర రావు, అల్లూరి సీతారామరాజు జిల్లా ఇంఛార్జి పరశురామ్ రాజు, బీజేపీ పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడ కృష్ణ రావు,జిల్లా ప్రదాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు కొండబాబు గారు,మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు తాంగుల. సత్యవతి, బీజేపి పాడేరు అసెంబ్లీ కో - కన్వీనర్ జైతి ప్రభాకర్ గారు కోశాధికారి వసపరి శ్రీనివాస్, పాడేరు అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పండ ఈశ్వర్ రావు, మండల ఉపాధ్యక్షులు ఇండిగా శివ, పాడి సోమలింగం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గల్లంతైన మినీ జలాంతర్గామిలో సంపన్నులు, కార్పొరేట్ దిగ్గజాలు



టైటానిక్ శకలాల సందర్శనకు బయల్దేరి గల్లంతైన మినీ జలాంతర్గామిలో పాక్‌కు చెందిన అత్యంత సంపన్నుడు కూడా ఉన్నట్లు తెలిసింది. ఆయనతో పాటు ఓషన్ గేట్ కంపెనీ వ్యవస్థాపకుడు కూడా ఈ ప్రమాదంలో చిక్కుకొన్నారు.

అట్లాంటిక్ సముద్రంలోని టైటానిక్ మహానౌక శకలాలను వీక్షించేందుకు బయల్దేరి ఆచూకీ గల్లంతైన జలాంతర్గామిలో బిలియనీర్లు, వ్యాపారవేత్తలు, కార్పొరేట్ ప్రముఖులు ఉన్నట్లు తేలింది. దీనిలో పాకిస్తాన్‌లోని అత్యంత సంపన్నుల్లో ఒకరైన షాజాదా దావూద్(48), ఆయన కుమారుడు సులేమాన్(19) ఉన్నట్లు గుర్తించారు. ఈ మినీ జలాంతర్గామిని నిర్వహిస్తున్న 'ఓషన్‌గేట్' వ్యవస్థాపకుడు స్టాక్టన్ రష్ కూడా యాత్రికుల్లో ఒకరని తేలింది. వీరితోపాటు యూకే-యూఏఈ బిలియనీర్ హమీష్ హార్డింగ్, ఫ్రాన్స్‌కు చెందిన పైలట్ పాల్ హెన్రీ నార్జియోలెట్ కూడా ఉన్నాడు.

ఎవరీ షాజాదా దావూద్? ఈ జలాంతర్గామి ప్రమాదంలో గల్లంతైన షాజాద్ దావూద్ పాకిస్థాన్‌లోని అత్యంత సంపన్నుల్లో ఒకరు. ఆ దేశంలోని అతిపెద్ద కంపెనీ అయిన ఇంగ్రో కార్పొరేషన్‌కు వైస్ ఛైర్మన్. పారిశ్రామిక వేత్త హుస్సేనీ దావూద్ కుమారుడు. ఇంగ్రో కార్పొరేషన్ కంపెనీ పాకిస్థాన్‌లో ఎరువులు, వాహన, ఇంధన, డిజిటల్ టెక్నాలజీలో భారీగా పెట్టుబడులు పెట్టింది. దావూద్‌కు యూకేలోని ఉన్నత వర్గాలతో మంచి సంబంధాలున్నాయి. ఆయన సర్రేలోని ఓ భవనంలో భార్య క్రిస్టిన్‌తో కలిసి నివసిస్తున్నాడు. ఆయనతో పాటే కుమారుడు సులేమాన్, కుమార్తె అలీనా కూడా ఉంటున్నారు. షాజాద్ ప్రిన్సెస్ ట్రస్ట్ ఇంటర్నెషనల్ బోర్డులో కూడా సభ్యుడు. గలంతైన జలాంతర్గామిలో షాజాద్, సులేమాన్ ఉన్న విషయాన్ని ఆయన కుటుంబం ధ్రువీకరించింది. ఆయన సురక్షితంగా రావాలని ప్రార్థిస్తున్నట్లు వెల్లడించింది.

ఓషన్ గేట్ వ్యవస్థాపకుడు రష్ : టైటానిక్ శకలాల సందర్శన యాత్రను నిర్వహిస్తున్న 'ఓషన్ గేట్' వ్యవస్థాపకుడు కూడా ఈ ప్రమాదంలో చిక్కుకొన్నారు. ప్రస్తుతం ఆయన కంపెనీ సీఈవోగా వ్యవహరిస్తున్నారు. రష్ సుశిక్షితుడైన పైలట్ కూడా. ఓషన్ గేట్ ఫౌండేషన్ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు.

బిలియనీర్ హమీష్ హార్డింగ్ : యాక్షన్ ఏవియేషన్ ఛైర్మన్ హమీష్ కూడా గల్లంతైన వారిలో ఉన్నారు. ఈ ప్రమాదంలో అందరి కంటే ముందు ఈయన పేరే వెల్లడైంది. హమీష్ కంపెనీ ప్రధాన కార్యాలయం యూఏఈలో ఉంది. వైమానిక రంగంలో కొనుగోళ్లు, అమ్మకాలతోపాటు వివిధ రకాల సేవలను ఈ కంపెనీ అందిస్తోంది. ప్రపంచాన్ని విమానంలో అతివేగంగా చుట్టివచ్చిన వ్యక్తిగా ఆయన పేరిట గిన్నిస్ రికార్డు ఉంది. బ్లూ ఆరిజిన్‌లో అంతరిక్ష యాత్ర కూడా చేశారు.

అనుభవజ్ఞుడైన నావికుడు పౌల్ హెన్రీ : ఈ మినీ జలాంతర్గామి పైలట్ పౌల్ హెన్రీ ఫ్రెంచ్ నౌకాదళంలో కమాండర్‌గా పనిచేశారు. ఆయనకు నావికుడిగా 25ఏళ్ల అనుభవం ఉంది. అతడి సర్వీస్‌లో భాగంగా సముద్రంలోని అత్యంత లోతైన ప్రదేశాల్లో పనిచేసే బృందానికి కెప్టెన్‌గా వ్యవహరించాడు. అనంతరం అతడు 'ది ఫ్రెంచ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చి అండ్ ఎక్స్‌ప్లాయిటేషన్ ఆఫ్ సీ'లో చేరాడు. ప్రపంచ వ్యాప్తంగా పలు సైంటిఫిక్ పర్యటనలకు వెళ్లాడు.

ప్రమాదం ఎలా జరిగింది? ఓషన్ గేట్ చేపట్టిన ఎనిమిది రోజుల సాహస యాత్రలో టైటానిక్ శకలాల సందర్శన కూడా ఓ భాగం. న్యూ ఫౌండ్ లాండ్ నుంచి ఈ యాత్ర మొదలైంది. 400 నాటికల్ మైళ్ల దూరంలోని టైటానిక్ శకలాల వద్దకు వెళ్లి రావాల్సి ఉంది. తొలి రెండు గంటల ప్రయాణం సాఫీగానే సాగింది. కానీ, ఆ తర్వాత దీనికి సపోర్టింగ్ షిప్‌గా వచ్చిన పోలార్ ప్రిన్స్‌తో సంబంధాలు తెగిపోయాయి. ఆ తర్వాత కొద్దిసేపటికి గాలింపు చర్యలు మొదలుపెట్టారు.

సోమవారం మధ్యాహ్నం నాటికి ఆ మినీ జలాంతర్గామిలో దాదాపు 70 గంటలకు సరిపడా ఆక్సిజన్ ఉంది. ఇది శుక్రవారం వరకు అందులోని వారికి సరిపోవచ్చని అంచనావేస్తున్నారు. కానీ, ఈ జలాంతర్గామి సంబంధాలు తెగిపోయిన చోట సముద్రం చాలా లోతుగా ఉంది. ఇదే గాలింపులో అసలైన సవాలు. వాస్తవానికి టైటానిక్ శిథిలాలు 13,000 అడుగుల లోతులో ఉన్నాయి.


**దక్షిణ మధ్య రైల్వే**

దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in నందు కూడా చూడవచ్చును.

బహిరంగ ఈ-టెండరు నోటీస్ నెం. డీఆర్ఎం/పనులు/ఎస్‌సి/98-111/ఎజెడ్‌సి/ 2023/ఓటి తేది : 16.06.2023

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన వారు వార్షిక జోనల్ కాంట్రాక్టులు దిగువ తెలిపిన విధంగా 01-07-2023 నుండి 30-06-2024 కాలపరిమితికి ప్రదానం చేయు నిమిత్తం ఈ-టెండర్లను 12-07-2023 గం. 14.00 వరకు ఆహ్వానిస్తున్నారు.

1. ఈ-టెండరు నెం.: 98_సిఓ_ఎస్‌సి_23_ ఓటి పని పేరు : ఎస్‌డబ్ల్యు 1) వార్షిక జోనల్ కాంట్రాక్టు - సికింద్రాబాద్ స్టేషన్ వద్ద (యార్డుతో సహా సర్వీసు భవనములు) మరియు బిజి డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ మరియు జేమ్స్ స్ట్రీట్ (మినహాయించి). ఎస్‌డబ్ల్యు 2) వార్షిక జోనల్ కాంట్రాక్టు- హైదరాబాద్ (కలిపి) నుండి బేగంపేట (కలిపి) & హుసేన్ సాగర్ జంక్షన్ (కలిపి) నుండి జేమ్స్ స్ట్రీట్ (కలిపి). ఎస్‌డబ్ల్యు 3) వార్షిక జోనల్ కాంట్రాక్టు- ఎలక్ట్రికల్ లోకోషెడ్/లాలాగూడ (01-07-2023 నుండి 30-06-2024 కాలమునకు). అంచనా. టెండరు విలువ రూ॥లలో. (రూ) 1,99,00,000/- ధరావత్తు రూ॥లలో. : (రూ). 2,49,500/-

2. ఈ-టెండరు నెం.: 99_సిఆర్_ఎస్‌సి_23_ ఓటి పని పేరు : ఎస్‌డబ్ల్యు 1) వార్షిక జోనల్ కాంట్రాక్టు- వంగపల్లి (మినహా) నుండి కాజీపేట (మినహా), డీఎల్ఎస్ కెజెడ్‌జె కోలనీ (కలిపి) ఎస్‌డబ్ల్యు 1) వార్షిక జోనల్ కాంట్రాక్టు- డీజిల్ లోకోషెడ్ కాజీపేట వద్ద (01-07-2023 నుండి 30-06-2024 కాలమునకు). అంచనా. టెండరు విలువ రూ॥లలో. (రూ) 1,03,80,000/- ధరావత్తు రూ॥లలో. : (రూ). 2,01,900/-

3. ఈ-టెండరు నెం.: 100_సిఆర్_ఎస్‌సి_23_ఓటి పని పేరు : ఎస్‌డబ్ల్యు 1) వార్షిక జోనల్ కాంట్రాక్టు- కాజీపేట స్టేషన్ (కలిపి), కాజీపేట కోలనీ టీఎల్ఎస్ కోలనీ (కలిపి), డీఎల్ఎస్ కోలనీ (మినహా), కాజీపేట యార్డు & స్టేషన్ లిమిట్స్ వగైరా ఎస్‌డబ్ల్యు 2) వార్షిక జోనల్ కాంట్రాక్టు- కాజీపేట వద్ద ఎలక్ట్రిక్ లోకోషెడ్ (01-07-2023 నుండి 30-06-2024 కాలమునకు). అంచనా. టెండరు విలువ రూ॥లలో. (రూ) 1,57,40,000/- ధరావత్తు రూ॥లలో. (రూ). 2,28,700/-

4. ఈ-టెండరు నెం.: 101_సిఆర్_ఎస్‌సి_23_ఓటి పని పేరు : ఎస్‌డబ్ల్యు 1) వార్షిక జోనల్ కాంట్రాక్టు- సనత్‌నగర్ కలిపి గూడ్స్ షెడ్ కలిపి మరియు మౌలా అలీ-సనత్ నగర్ బైపాస్ లైన్ నుండి హుసేన్‌సాగర్ జంక్షన్ (మినహా), మౌలా అలి (మినహా) నుండి బేగంపేట్ (మినహా). ఎస్‌డబ్ల్యు 2) వార్షిక జోనల్ కాంట్రాక్టు- మౌలా అలి (కలిపి) నుండి వంగపల్లి (కలిపి) (01-07-2023 నుండి 30-06-2024 కాలమునకు). అంచనా. టెండరు విలువ రూ॥లలో. (రూ) 1,45,00,000/- ధరావత్తు రూ॥లలో. (రూ). 2,22,500/-

5. ఈ-టెండరు నెం.: 102_ఎస్_ఎస్‌సి_23_ఓటి పని పేరు : వార్షిక జోనల్ కాంట్రాక్టు- పొటకపల్లి (కలిపి) నుండి బెల్లంపల్లి (మినహా) (01-07-2023 నుండి 30-06-2024 కాలమునకు). అంచనా. టెండరు విలువ రూ॥లలో. (రూ) 75,00,000/- ధరావత్తు రూ॥లలో. (రూ). 1,50,000/-

6. ఈ-టెండరు నెం.: 103_ఎస్_ఎస్‌సి_23_ఓటి పని పేరు : వార్షిక జోనల్ కాంట్రాక్టు- కాజీపేట (మినహా)- పొటకపల్లి (మినహా) (01-07-2023 నుండి 30-06-2024 కాలమునకు). అంచనా. టెండరు విలువ రూ॥లలో. (రూ) 36,00,000/- ధరావత్తు: రూ॥లలో. (రూ). 72,000/-

7. ఈ-టెండరు నెం.: 104_ఎస్_ఎస్‌సి_23_ఓటి పని పేరు : వార్షిక జోనల్ కాంట్రాక్టు- బెల్లంపల్లి (కలిపి)- బల్హార్ష (మినహాయించి) బెల్లంపల్లి- బల్హార్ష సెక్షన్ మరియు మాణిక్‌గర్- గడ్‌చందూర్ సెక్షన్‌పై కొలరీల సైడింగ్‌లతో సహా. (01-07-2023 నుండి 30-06-2024 కాలమునకు). అంచనా. టెండరు విలువ రూ॥లలో. (రూ) 1,54,00,000/- ధరావత్తు: రూ॥లలో. (రూ). 2,27,000/-

8. ఈ-టెండరు నెం.: 105_ఎస్_ఎస్‌సి_23_ఓటి పని పేరు : వార్షిక జోనల్ కాంట్రాక్టు- పెద్దపల్లి (మినహా)- నిజామాబాద్ ( మినహా) (01-07-2023 నుండి 30-06-2024 కాలమునకు). అంచనా. టెండరు విలువ రూ॥లలో. (రూ) 80,00,000/- ధరావత్తు: రూ॥లలో. (రూ). 1,60,000/-

9. ఈ-టెండరు నెం.: 106_ఎస్_ఎస్‌సి_23_ఓటి పని పేరు : వార్షిక జోనల్ కాంట్రాక్టు- ఖమ్మం (మినహా)- నుండి కొండపల్లి (మినహా) మరియు మూటుమూరి నుండి జగ్గయ్యపేట సెక్షన్. (01-07-2023 నుండి 30-06-2024 కాలమునకు). అంచనా. టెండరు విలువ రూ॥లలో. (రూ) 88,00,000/- ధరావత్తు: రూ॥లలో. (రూ). 1,76,000/-

10. ఈ-టెండరు నెం.: 107_ఎస్_ఎస్‌సి_23_ఓటి పని పేరు : వార్షిక జోనల్ కాంట్రాక్టు- కాజీపేట (మినహా)- నుండి గార్ల (కలిపి) మరియు కే సముద్రం వద్ద గల మైక్రోవేవ్ స్టేషన్. (01-07-2023 నుండి 30-06-2024 కాలమునకు). అంచనా. టెండరు విలువ రూ॥లలో. (రూ) 95,00,000/- ధరావత్తు: రూ॥లలో. (రూ). 1,90,000/-

11. ఈ-టెండరు నెం.: 108_ఎస్_ఎస్‌సి_ 23_ఓటి పని పేరు : వార్షిక జోనల్ కాంట్రాక్టు- డోర్నకల్ (కలిపి) నుండి భద్రాచలం రోడ్డు (కలిపి) గార్ల (మినహా) నుండి డోర్నకల్ (మినహా) నుండి ఖమ్మం (కలిపి) కారేపల్లి నుండి సింగరేణి కోలనీల వరకు (కలిపి) మరియు భద్రాచలం రోడ్డు నుండి మణుగూరు సెక్షన్ (01-07-2023 నుండి 30-06-2024 కాలమునకు). అంచనా. టెండరు విలువ రూ॥లలో. (రూ) 1,41,00,000/- ధరావత్తు: రూ॥లలో. (రూ). 2,20,500/-

12. ఈ-టెండరు నెం.: 109_డబ్ల్యు_ఎస్‌సి_23_ఓటి పని పేరు : వార్షిక జోనల్ కాంట్రాక్టు- సనత్‌నగర్ (మినహా) నుండి ధారూర్ (కలిపి) మరియు వికారాబాద్ నుండి జహీరాబాద్ (కలిపి) మరియు తెల్లాపూర్ బిహెచ్‌ఈఎల్ మరియు రామచంద్రాపురం ఎంఎంటిఎస్ స్టేషన్లు (01-07-2023 నుండి 30-06-2024 కాలమునకు). అంచనా. టెండరు విలువ రూ॥లలో. (రూ) 1,06,75,000/- ధరావత్తు రూ॥లలో. (రూ). 2,03,400/-

13. ఈ-టెండరు నెం.: 110_డబ్ల్యు_ఎస్‌సి_23_ఓటి పని పేరు : వార్షిక జోనల్ కాంట్రాక్టు- ధారూర్ (మినహా) నుండి వాడి (మినహా) (01-07-2023 నుండి 30-06-2024 కాలమునకు). అంచనా. టెండరు విలువ రూ॥లలో. (రూ) 1,24,00,000/- ధరావత్తు రూ॥లలో. (రూ). 2,12,000/-

14. ఈ-టెండరు నెం.: 111_డబ్ల్యు_ఎస్‌సి_23_ఓటి పని పేరు : వార్షిక జోనల్ కాంట్రాక్టు- జహీరాబాద్ (మినహా) నుండి పర్లి వైద్యనాథ్ (కలిపి) మరియు సెక్షన్ ఖానాపూర్- తేజ్-సుల్తాన్‌పూర్ (మినహా) (01-07-2023 నుండి 30-06-2024 కాలమునకు). అంచనా. టెండరు విలువ రూ॥లలో. (రూ) 95,00,000/- ధరావత్తు రూ॥లలో. (రూ). 1,90,000/-

పై పనిలో రూ. 50.00లక్షలకు పైబడి విలువ కలిగిన పనులు స్టాండర్డ్ ఎలిజిబిలిటీ క్రైటీరియా సీ-5కు పోలి ఉండును. అనగా ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పనులు/జోనల్ నిర్వహణ పనులు.

1. టెండరు దారులు ఈ-టెండరింగ్ విధానంలో మాత్రమే పాల్గొనవలెను. మ్యాన్యువల్ ఆఫర్లు పరిగణించబడవు.
2. ఔత్సాహిక టెండరుదారులందరూ ధరావత్తును ఆన్‌లైన్ చెల్లింపు/బిజి ద్వారా మాత్రమే చేయవలసిందిగా కోరడమైనది.
3. ఎటువంటి కారణము చూపకయే ఈ టెండరును రద్దు చేసుకొను అధికారము రైల్వే పొందుపరచుకొని యున్నది.
4. ఔత్సాహిక టెండరుదారులందరూ జిఎస్‌టిఐఎన్ గుర్తింపు సంఖ్యను పొంది టెండరుతో బాటుగా సమర్పించవలసిందిగా సూచించడమైనది.

ఎస్.ఆర్.డిఇఎన్/కో-ఆర్డినేషన్ సికింద్రాబాద్

**ఈ-టెండరు ఆహ్వానిస్తూ ప్రకటన (https://ireps.gov.in ద్వారా)**

సీఈ/సి-IV ఎస్‌సి & సీఈ/సి-I/ ఎస్‌సి కనస్ట్రక్షన్ ఆర్గనైజేషన్, ద.మ.రైల్వే, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున దిగువ తెలిపిన పనుల కొరకు ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

1. నిట్ నెం. : 27-సిఓ-సి-ఎస్‌సి-2023 తేది : 14/06/2023 పని పేరు : ఎస్‌సిఆర్ కనస్ట్రక్షన్ ఆర్గనైజేషన్- ఎంబిడి & ఆర్‌వైపి స్టేషన్ల నడుమ బైపాస్ లైన్ ప్రతిపాదిత నిర్మాణము. (విజయవాడ జంక్షన్‌ను బైపాస్ చేయుచూ), బిజెడ్- విఎస్‌కెపి లైన్ మరియు బిజెడ్- కెజెడ్‌జె లైన్‌ను కలుపుతూ- స్టేషన్ భవనముల యొక్క మిగులు పనుల నిర్మాణము, స్టేషన్ పరిసర ప్రాంతములకు అభివృద్ధి పనులు, అప్రోచ్ రోడ్లు ఏర్పాటు చేయుట, ప్లాట్‌ఫారం పనుల నిర్మాణము, యార్డు డ్రైన్‌లు, రక్షణ పనులు మరియు గూడెం మరియు ముస్తాబాదా స్టేషన్ల వద్ద సంబంధిత ఇతర స్వల్పకాలిక పనులు. అంచనా. విలువ: (రూ) 9,04,68,204.50 ధరావత్తు: (రూ) 6,02,400.00/- పూర్తి చేయు కాలం: 06 (ఆరు) నెలలు. తెరచు తేది : 07/07/2023 15.00 గం.లకు

2. నిట్ నెం. : 28-సిఓ-సి-ఎస్‌సి-2023 తేది : 14/06/2023 పని పేరు : ఎస్‌సిఆర్ కనస్ట్రక్షన్ ఆర్గనైజేషన్- గుంతకల్ డివిజన్- నంద్యాల (మినహా) నుండి బేతంచెర్ల (మినహా) స్టేషన్ల నడుమ సిహెచ్ : 258000.00ఎం నుండి సిహెచ్: 295000.00ఎం వరకు ప్రతిపాదిత అలైన్‌మెంట్/స్టేషన్ యార్డుల వద్ద ఎలాంగ్‌సైడ్ యంత్రంతో సరిపిన, శుభ్రపరచిన, గట్టి, యాంగీలర్ మరియు మన్నికగల స్టోన్ బ్యాలాస్ట్ ప్రతిపాదిత సరఫరా మరియు నెట్టుకట్టుట. అంచనా. విలువ: (రూ) 15,49,34,688.00 ధరావత్తు: (రూ) 9,24,700.00/- పూర్తి చేయు కాలం: 06 (ఆరు) నెలలు. తెరచు తేది : 07/07/2023 15.00 గం.లకు

i). బిడ్ డాక్యుమెంట్లు మరియు ఇతర వివరములకు మా వెబ్‌సైట్ https://ireps.gov.in. నందు లాగిన్ అవ్వండి.
ii). టెండరుదారులు తమ ఆఫర్లను టెండరు ముగించు తేదీకి 15 రోజుల ముందు నుండి ఆన్‌లైన్ ద్వారా సమర్పించవచ్చును.
iii). టెండరుదారులు ఏవైనా సవరణలు (ఆన్‌లైన్ ద్వారా జారీ చేయబడినవి మాత్రమే కలవేమో తెలుసుకొనుట కొరకు టెండరు దాఖలు చేయు/బిడ్డింగ్ కాలమునకు ముందు రోజు వరకు టెండరుదారులు వెబ్‌సైట్ గమనించవలెను.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/కనస్ట్రక్షన్ సికింద్రాబాద్

**ఈ-టెండరు నోటీస్ నెం. 17-డివైసీఈ-జిఎస్-జిఎన్‌టి తేది. 17.06.2023**

దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పనుల కొరకు 10-07-2023 తేది : గం. 15:30 వరకు ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

1. టెండరు ఐడి : 43 సెక్షన్: డివైసీఈ/జిఎస్/ జిఎన్‌టి/ పని వివరణ : గుంటూరు యార్డు వద్ద 8.20 కి.మి.- ట్రాక్ పోర్షన్ మల్టీ ట్రాకింగ్ మరియు అనుసంధానం చేయుట. అంచనా. విలువ రూ॥లలో. (రూ) 65375034.51 ధరావత్తు: (రూ). 476900.00

2. టెండరు ఐడి : 44 సెక్షన్: డివైసీఈ/జిఎస్/ జిఎన్‌టి/ పని వివరణ : గుంటూరు యార్డు వద్ద 8.20 కి.మి.- వంతెనల భాగం మల్టీ ట్రాకింగ్ మరియు అనుసంధానం చేయుట. అంచనా. విలువ రూ॥లలో. (రూ) 90564641.70 ధరావత్తు: (రూ). 602800.00

3. టెండరు ఐడి : 45 సెక్షన్: డివైసీఈ/జిఎస్/ జిఎన్‌టి/ పని వివరణ : గుంటూరు యార్డు వద్ద 8.20 కి.మి.- (భవనముల భాగం) మల్టీ ట్రాకింగ్ మరియు అనుసంధానం చేయుట. అంచనా. విలువ రూ॥లలో. (రూ) 294686093.50 ధరావత్తు: (రూ). 1623400.00

1. ఈ-బిడ్లు ఆన్‌లైన్ ద్వారా సమర్పించుటకు చివరి తేది : 10-07-2023 గం. 15.30 వరకు పూర్తి వివరముల కొరకు మా వెబ్‌సైట్ www.ireps.gov.in సందర్శించండి.
2. ఏదైనా తదుపరి సమాచారం/సవరణలు మా ఈ పోర్టల్ www.ireps.gov.in ద్వారా తెలియజేయబడును.

డిప్యూటీ. చీఫ్ ఇంజనీర్, గతి శక్తి, గుంటూరు

A0937

టెండరు షరతులు/వివరాలు/ నిబంధనలు, మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.


# 24న జిల్లా పరిషత్‌లో సర్వ సభ్య సమావేశం



శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 24న నిర్వహించనున్నట్లు జిల్లా ప్రజాపరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆర్. వెంకట్ రామన్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన జారీచేశారు. జూన్ 24వ తేదీన ఉదయం 10.30గం.ల నుండి నిర్వహించనునున్నట్లు ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

# అవకాశాలు అందిపుచ్చుకోవాలి



పార్వతీపురం: అవకాశాలు అందిపుచ్చుకోవాలని, యుక్త వయస్సులోనే ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా పార్వతీపురం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో పార్వతీపురంలోని శ్రీ వేంకటేశ్వర గవ్నమెంట్ డిగ్రీ కాలేజీ ఆవరణంలో వై.ఎస్.కె ఇన్ఫో టెక్, వారాహ కంపెనీలతో మినీ జాబ్ మేళాను మంగళవారం నిర్వహించారు.

జాబ్ డ్రైవ్‌కు సుమారు 103 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 37 మంది వై.ఎస్.కె ఇన్ఫో టెక్, వారాహ కంపెనీలలో ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా అభ్యర్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర గవ్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. సీ.హెచ్. చలపతి రావు మాట్లాడుతూ జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం ఏడవ సారి అని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో మరిన్ని నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.

జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్ మాట్లాడుతూ అందిన అవకాశాలని నిరుద్యోగ యువత అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలు అదిరోహించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి పి.సీతారాము, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ జె.ఎల్.ఎన్.మూర్తి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యు. సాయికుమార్, వై.ఎస్.కె ఇన్ఫోటెక్ , వారాహ ప్రతినిధులు, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది హాజరయ్యారు.

# లక్ష్యాలకు అనుగుణంగా రీ-సర్వే నిర్వహించాలి



**విజయనగరం:** నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, జూలై ఆఖరు నాటికి రెండో దశ పనులను పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్ పేర్కొన్నారు. తప్పులు దొర్లకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో సంబంధిత డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్లో పొందుపరచాలని చెప్పారు. సాంకేతిక సమస్యలను అధిగమించి నిర్ణీత గడువులోగా రెండో దశ రీ-సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. పూసపాటిరేగ, డెంకాడ మండలాల్లో జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియను మంగళవారం ఆమె స్వయంగా పరిశీలించారు. ముందుగా డెంకాడ మండలం మోపాడ గ్రామంలో ఆధునిక పరికరాల సాయంతో చేపడుతున్న రీ-సర్వేను పరిశీలించారు. రోవర్లు, ఇతర సాంకేతిక పరికరాల వినియోగం గురించి ఆరా తీశారు. మోపాడలో సంబంధిత రైతులతో కాసేపు మాటాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

క్షేత్రస్థాయి పర్యటన తర్వాత డెంకాడ తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్న ఆమె ఆన్‌లైన్లో వివరాల నమోదు జరుగుతున్న తీరుపై ఆరా తీశారు. వివిధ లాగిన్ల పనితీరును పరిశీలించారు. విలేజ్ సర్వేయార్, వీఆర్వో, తహశీల్దార్ల లాగిన్లలో పెండింగ్ ఉన్న దశలను సరి చూశారు. డెంకాడలో రెండో దశలో భాగంగా 20 గ్రామాల్లో సర్వే జరుగుతుండగా ఆయా గ్రామాల్లో తాజా పరిస్థితిని లాగిన్ ప్రక్రియ ద్వారా కలెక్టర్ పరిశీలించారు. జీలైన్, ఎఫ్‌లైన్ల సాయంతో రూపొందించిన మ్యాప్ల గురించి అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ఆమె పూసపాటిరేగ మండలంలో పర్యటించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సర్వే, రెవెన్యూ విభాగపు అధికారులతో సమావేశమయ్యారు. రెండో దశలో భాగంగా మండలంలో 11 గ్రామాలను గుర్తించిగా అక్కడ తాజా పరిస్థితిని కూడా లాగిన్ అవటం ద్వారా తెలుసుకున్నారు. ఫలితాలు తక్కువుగా ఉన్న గ్రామాల్లో వేగం పెంచాలని అవసరమైతే అదనపు సిబ్బందిని సర్దుబాటు చేసుకోవాలని సూచించారు. రోజుకు 100 ఎల్.పి.ఎం.లు దాటి సర్వే జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మొదటి దశలో సర్వే పూర్తయినప్పటికీ సాంకేతిక కారణాలతో కృష్ణాపురంలో ఇబ్బందులు తలెత్తాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా మరొక సారి పరిశీలించి పరిస్థితిని చక్కదిద్దాలని స్థానిక అధికారులను ఆదేశించారు.

రీ-సర్వే పూర్తి చేసుకున్న గ్రామాల్లో రైతుల పాసు పుస్తకాలకు ఆధార్ అనుసంధానం చేయాలని సూచించారు. అలాగే ఎల్.పి.ఎం. నంబర్ ఆధారంగా మ్యుటేషన్ ప్రక్రియను నిర్వహించాలని పేర్కొన్నారు. ఒక్కొక్క గ్రామంలో కనీసం మూడేసి చొప్పున ఎల్.పి.ఎం. ఆధారంగా మ్యుటేషన్లు చేయాలని కలెక్టర్ నిర్దేశించారు. ఆటో అప్‌డేషన్ అయ్యేలా చర్యలు తీసుకొని దానికి అనుగుణంగా వివరాలు పొందుపరచాలని సూచించారు.

పర్యటనలో ఆమెతో పాటు విజయనగరం ఆర్డీవో సూర్యకళ, సర్వే విభాగపు ఏడీ త్రివిక్రమరావు, పూసపాటిరేగ, డెంకాడ తహశీల్లార్లు భాస్కర్‌రావు, ఆదిలక్ష్మి, ఆయా మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు తదితరులు ఉన్నారు.

# 1400 లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం



టాస్క్ ఫోర్స్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్‌పెక్టర్ షేక్ మీరా సాహెబ్, సెబ్ స్టేషన్ సిబ్బంది, క్యూ.అర్.టి టీం సంయుక్తంగా బెల్లం పులుపును ధ్వంసం చేశారు.

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సబ్ జాయింట్ డైరెక్టర్ బి.విజయ భాస్కర్ ఆదేశాల మేరకు పాయకరావుపేట స్టేషన్ ఎస్సై రామేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించి నక్కపల్లి మండలం, రాజయ్య పేట సముద్ర తీర ప్రాంత సమీపంలో నాటు సారా తయారీకి ఉపయోగించే 1400 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేశారు. జిల్లా

# జీజీహెచ్‌లో ఫిజియోథెరపీ సేవల పరికరాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఫిజియోథెరపీ సేవలను బలోపేతం చేసేందుకు అధునాతన ఫిజియోథెరపీ పరికరాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. కృతికాశుక్లా తెలిపారు. మంగళవారం కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఫిజియోథెరపీ బ్లాక్‌లో జెమిని ఎడిబుల్ ఆయిల్ సంస్థ సీఎస్ఆర్ నిధులు రూ. 3.75 లక్షలతో సమకూర్చిన ఫిజియోథెరపీ నూతన పరికరాలను జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా జీజీహెచ్ వైద్య అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి రోజూ ఆరోగ్య అవసరాల నిమిత్తం వేలాదిమంది ప్రజలు వస్తుంటారని ఫిజియోథెరపీ విభాగం ద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఈ నూతన ఫిజియోథెరపీ పరికరాలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు. ఎముకలు విరిగిన కేసుల్లో చికిత్స చేసిన తర్వాత ఫిజియోథెరపీ సేవలతో పాటు ఫ్రోజెన్ సోల్డర్, సర్వికల్ స్పాండిలోసిస్ తదితర సమస్యలతో బాధపడుతున్న వారికి అవసరమైన ఫిజియోథెరపీ సేవలను ఈ పరికరాలతో అందించవచ్చని వివరించారు. కార్యక్రమంలో సీపీవో పి.త్రినాథ్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా డి.హేమలతా దేవి, ఆర్ఎంవోలు డా. అనిత, డా. రాహుల్, సీఎస్ఆర్ ఎంవో డా. పుష్కరరావు, డా. యమున, ఫిజియోథెరపీ, పీడియాట్రిక్, ఆర్థోపెడిక్ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగన్నాథ స్వామి రథయాత్ర



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** పెదగంట్యాడ హెచ్.బి కోలనీ జగన్నాథ స్వామి ఆలయం ప్రధాన అర్చకులు ప్రమోద్ సారంగి ఆధ్వర్యంలో రథయాత్ర జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, కార్పొరేటర్ గంధం శ్రీను, తదితరులు కొబ్బరికాయ కొట్టి తాడు లాగి రథయాత్రలో పాల్గొన్నారు. జగన్నాథ స్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని కోరారు. లోకకళ్యాణార్థం మరియు భక్తుల దర్శనార్థం ప్రతి ఏటా ఇక్కడ అన్ని వీధుల్లో స్వామివారిని ఊరేగిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జీలకర్ర రమణ, భువనేశ్వరి, ఒడిస్సా నుండి వచ్చి స్థానిక హెచ్ బి కోలనీలో ఉంటున్న భక్తులు బారీగా పాల్గొన్నారు.

# ఈ ఆహారాలతో దద్దుర్లు, ముఖంపై మొటిమలు వస్తాయని మీకు తెలుసా?





మీరు తినే ఆహారం మీ చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మీ చర్మం అందంగా, మృదువుగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. అయితే, కొన్ని ఆహారాలు మొటిమలు, చర్మంపై దద్దుర్లు, మంటను కలిగిస్తాయి. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, మొటిమలను తగ్గించడానికి తినే పదార్థాల విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. మీరు తినే ఆహారం మీ చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మీ చర్మం అందంగా, మృదువుగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. అయితే, కొన్ని ఆహారాలు మొటిమలు, చర్మంపై దద్దుర్లు, మంటను కలిగిస్తాయి. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, మొటిమలను తగ్గించడానికి తినే పదార్థాల విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. కొన్ని ఆహారాలు ఇన్సులిన్ స్థాయిలను పెంచుతాయి, వాపు కలిగిస్తాయి, మొటిమలకు దారితీస్తాయి. చర్మ సౌందర్యాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఈ ఆహారాలకు దూరంగా ఉండటం మంచిది.

మొటిమలను కలిగించే ఆహారాలు:

1. పాల ఉత్పత్తులు: పాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఇది చర్మంలో నూనె ఉత్పత్తిని పెంచుతుంది. ఇది చర్మం పగుళ్లకు దారితీస్తుంది. పాలలో చర్మంలో నూనె ఉత్పత్తిని ప్రేరేపించే హార్మోన్లు కూడా ఉన్నాయి. ఇది మొటిమలకు దారితీస్తుంది. అలాగే శరీరంలో మంటను కలిగిస్తాయి. ఇది ఇప్పటికే ఉన్న మొటిమలను మరింత పెంచుతాయి. కొత్త మొటిమల అభివృద్ధికి దారితీస్తుంది.

2. చక్కెర, శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు: ఎక్కువ ఆహారం తింటే అవి త్వరగా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. ఇది ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుదలకు దారితీస్తుంది. ఇన్సులిన్‌లో ఈ పెరుగుదల ఆండ్రోజెన్‌ల విడుదలను ప్రేరేపిస్తుంది. ఇది మీ చర్మ గ్రంధులలో చమురు ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఈ అదనపు నూనె శ్వేద రంధ్రాలను మూసుకుపోయేలా చేస్తుంది. అదికాస్తా మొటిమలు ఏర్పడటానికి కారణం అవుతుంది. చక్కెర చర్మంపై మొటిమలను కలిగించే బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తుంది.

3. చాక్లెట్: చాక్లెట్‌లో మిథైల్‌క్సాంథైన్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి చర్మంలో ఆయిల్ ఉత్పత్తిని పెంచే ఉత్ప్రేరకాలు. దీనికితోడు చాక్లెట్‌లో చక్కెర అధికంగా ఉంటుంది. ఇది వాపు, మొటిమలకు దారి తీస్తుంది. మిల్క్ చాక్లెట్‌లోని డైరీ కంటెంట్ మొటిమలను కలిగిస్తుంది. ఇది చర్మంలో నూనె ఉత్పత్తిని ప్రేరేపించే సహజ హార్మోన్లను కలిగి ఉంటుంది.

4. మద్యం: ఆల్కహాల్ శరీరంలోని నీటి శాతాన్ని కోల్పోయేలా చేస్తుంది. నిర్జలీకరణం అవుతుంది. శరీరం నిర్జలీకరణం చెందినప్పుడు చర్మం పొడిగా మారుతుంది. చర్మం పొడిబారడంతో ఈ సమయంలో శరీరం నుంచి అధిక మొత్తం కొవ్వు జిడ్డులా మారి బయటకు వస్తుంది. దాంతో శ్వేద రంధ్రాలు మూసుకుపోతాయి. ఫలితంగా మొటిమలు ఏర్పడుతాయి.

5. స్పైసీ ఫుడ్స్: కారంగా ఉండే ఆహారాలలో క్యాప్సైసిన్ ఉంటుంది. ఇది శరీరంలో మంటను కలిగిస్తుంది. శరీరం మంటగా ఉంటే తైల గ్రంధుల నుంచి మరింత జిడ్డు పదార్థం ఉత్పత్తి చేయడానికి ప్రేరేపిస్తుంది. ఇది శ్వేద రంధ్రాలను మూసుకుపోయేలా చేస్తుంది. మొటిమలకు దారితీస్తుంది. మసాలా ఆహారాలు శరీర ఉష్ణోగ్రతను పెంచుతాయి. శరీరం వేడెక్కినప్పుడు అది చెమటను కలిగిస్తుంది. ఫలితంగా శ్వేద రంధ్రాలను మూసుకుపోయేలా చేస్తుంది. అలా మొటిమలు వస్తాయి.

ఇలా చర్మం ఆరోగ్యం, మొటిమలు వచ్చేందుకు మనం తినే ఆహారమే కీలక పాత్ర పోషిస్తుంది. శుద్ధి చేసిన చక్కెరలు, కార్బోహైడ్రేట్లు, పాల ఉత్పత్తులు అధికంగా ఉన్న ఆహారం మొటిమలను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని పెంచుతుంది.

# సూర్యాస్తమయం తర్వాత అసలు ఇలాంటి పనులు చేయకూడదు



సాధారణంగా ఇంట్లో పెద్దవారు కొన్ని పద్ధతులను, నియమాలను చాలా సంప్రదాయంగా పాటిస్తూ ఉంటారు. అందులో భాగంగానే సూర్యస్తమయం తర్వాత కొన్ని పనులు చేయరాదని చెబుతూ ఉంటారు. వాటికి కారణాలు తెలియకపోయినా పెద్దవాళ్ళు చెబుతారు కదా అని చాలామంది వీటిని పాటిస్తూ ఉంటారు.ఇవి కేవలం వాళ్ళు చాదస్తంతో చెప్పేవి మాత్రం కాదు. కొన్ని గ్రంథాల్లో ఈ మాటలు ప్రస్తావించబడినవే.

సూర్యస్తమయం తర్వాత ఈ పనులు చేయడం వల్ల వ్యక్తికి దురదృష్టం కలుగుతుందని చెబుతారు. దీనితో పాటు ఆర్థిక ఇబ్బందులు కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని చెబుతున్నారు. వాస్తు శాస్త్రంలో పేర్కొన్న చేయకూడని పనులు కూడా ఉన్నాయి. అలాంటి పనులు సూర్యాస్తమయం తర్వాత చేస్తే శ్రీ మహాలక్ష్మికి కోపం వస్తుందని, భాగ్యలక్ష్మి మద్దతు ఉండకుండా అయిపోతుందని పండితులు చెబుతున్నారు. సూర్యాస్తమయం తరువాత ఏ పనులు చేయకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.

సూర్యాస్తమయం తర్వాత పసుపు ఎప్పుడు దానం చేయకూడదు. ఎందుకంటే సాధారణంగా పసుపును శుభకార్యాలలో ఉపయోగిస్తారు. మరోవైపు పసుపు నేరుగా బృహస్పతి తో సంబంధం కలిగి ఉంటుంది. ఇలా సాయంత్రం పూట పసుపును దానం చేస్తే బృహస్పతి ఆ ఇష్టం పొంది ఇంట్లో ఆర్థిక అభివృద్ధి నిలిచిపోతుంది అని చెబుతారు.

చీపురు లక్ష్మి స్వరూపం అని పెద్దవారు చెబుతూ ఉంటారు: సాయంత్రం సమయంలో ఇంట్లో చెత్తను శుభ్రం చేయకూడదని పెద్దవారు చెబుతూ ఉంటారు. ఇలా చేయడం వల్ల లక్ష్మీదేవి కలత చెందుతుందని చెబుతూ ఉంటారు. ఇంట్లో చెత్త చెదారం ఉంటే సూర్యాస్తమయం తర్వాత లక్ష్మీదేవి ఇంటికి రాదని చెబుతారు.

సూర్యాస్తమయం తర్వాత ఇంట్లో దృష్ట శక్తులు చేరే అవకాశం ఉంది. అలాంటి సమయంలో ఇల్లంతా వెలుగుగా ఉండడం మంచిది. సూర్యాస్తమయం తర్వాత గోర్లు, జుట్టు అసలు కత్తిరించకూడదు. ఇలా చేయడం వల్ల జీవితం పై చాలా ప్రతికూల ప్రభావాలు పడతాయని చెబుతూ ఉంటారు.

# బట్టలను మెరిపించే మెషీన్ టిప్స్



ఇపుడైతే వాషింగ్ మిషన్స్ వచ్చేసాయి.బట్టలు ఉతకటం చాలా సులభం అయిపోయింది. బట్టలు మిషన్‌లో వేసి సర్ఫ్ వేసి టైం సెట్ చేస్తే ఆరిన బట్టలు బయటకు వస్తాయి.అయితే వాషింగ్ మెషిన్‌లో బట్టలను ఉతికే సమయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోకపోతే బట్టల మన్నిక తగ్గిపోతుంది.

అందువల్ల జాగ్రత్తలను తప్పనిసరిగా తీసుకోవాలి.ఇప్పుడు ఆ జాగ్రత్తల గురించి వివరంగా తెలుసుకుందాం. రెడీమేడ్ బట్టలను లేబుల్ పై రాసిన విధంగా ఉతికితే ఎక్కువ కాలం మన్నటమే కాకుండా రంగులు కూడా వెలవవు. బట్టలకు ఏమైనా మరకలు అంటుకుంటే మిగతా బట్టలతో కలిపి ఉతకకుండా వేరుగా ఉతకాలి.

ఒకవేళ కలిపి ఉతికితే ఆ మరకలు మిగతా వాటికీ అంటుకునే ప్రమాదం ఉంది. వాషింగ్ మెషీన్‌పై ఉన్న సెట్టింగ్స్ ప్రకారమే బట్టలను ఉతకాలి. ఏ రకమైన దుస్తులకు ఎలాంటి సెట్టింగ్స్ సరిపోతాయో చూసుకుని వాడితే దుస్తులు ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయి. వాషింగ్ మిషన్ లో ప్యాంట్స్ వేసినప్పుడు తిరగేసి వేస్తె జిప్పులు పోయే ప్రమాదం ఉండదు.

వాషింగ్ మెషీన్‌లో డిటర్జెంట్‌ను ఎక్కువ తక్కువ కాకుండా సరైన మోతాదులోనే వేయాలి. డిటర్జెంట్ తక్కువ అయితే బట్టల మురికి వదలదు. ఎక్కువైతే డిటర్జెంట్ నురుగు వదలదు. అందువల్ల డిటర్జెంట్ మోతాదు సరిగ్గా ఉండాలి. మోతాదు సరిగ్గా ఉంటే బట్టల మన్నిక కూడా బాగుంటుంది. డిటర్జెంట్‌తో పాటు ఫ్యాబ్రిక్ సాఫ్టెనర్‌ను కూడా వాడడం మంచిది.

ఎందుకంటే ఫ్యాబ్రిక్ సాఫ్టెనర్ బట్టల మన్నికను పెంచటమే కాకుండా పోగులు రాకుండా చూస్తుంది. వాషింగ్ మెషీన్‌లో ఉన్న డ్రైయర్ ని ఉపయోగించటం కంటే సహజ సిద్ధంగా బయట ఆరేయడమే మంచిది. దీని వల్ల బట్టలు ఎక్కువ కాలం మన్నుతాయి.



# ఎన్ని నీళ్లు తాగినా మళ్లీ మళ్లీ దాహం వేస్తోందా?

ప్రతి రోజూ సరిపడినన్ని నీళ్లు తాగాలని వైద్యులు సూచిస్తుంటారు. ఉదయం లేవగానే గోరువెచ్చని నీటిని రెండు గ్లాసులు తాగాలని చెబుతుంటారు. ఆ తరువాత శరీర అవసరాన్ని బట్టి రోజులో 7 నుంచి 8 గ్లాసుల నీళ్లు తాగాలని సూచిస్తారు. అయితే, కొందరికి ఎన్ని నీళ్లు తాగినా దాహంగానే ఉంటుంది. తరుచుగా నీళ్లు తాగాలనిపిస్తుంటుంది. నీళ్లు తాగడం మంచిదే కానీ, పదే పదే దాహం వేయడంపై కొంచెం జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. మరి తరచుగా దాహం వేయడానికి కారణం ఏంటి? అనారోగ్య సమస్యల వల్ల కూడా తరచుగా దాహం వేస్తుందా?

లాలాజల గ్రంథుల పనితీరులోపం : నోరు పొడిబారడం వల్ల ఎక్కువ నీరు తాగుతుంటారు. మళ్లీ మళ్లీ దాహం అనిపించడానికి ప్రధాన కారణం నోరు పొడిబారడం. లాలాజల గ్రంథి తగినంత ద్రవాన్ని ఉత్పత్తి చేయనప్పుడు నోటిలో తేమ ఉండదు. ఫలితంగా నోరు ఆరిపోతుంటుంది. దాంతో మళ్లీ మళ్లీ దాహం అవుతుంది. ఒకవేళ మీరు కూడా ఇదే సమస్య ఎదుర్కొంటున్నట్లయితే నిర్లక్ష్యం చేయొద్దు, ఒకసారి వైద్యులను సంప్రదించి సమస్యను వివరించాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.

మధుమేహం: మధుమేహం వల్ల కూడా అధిక దాహం వేస్తుంటుంది. వాస్తవానికి అతిగా మద్యం సేవించడం వల్ల మధుమేహం వస్తుంది. శరీరంలోని మూత్రపిండాలు రక్తం కంటే ఎక్కువ చక్కెరను తీసుకున్నప్పుడు గ్లూకోజ్ మూత్రం ద్వారా బయటకు వెళుతుంది. దీనివల్ల ఎక్కువ మూత్ర విసర్జన చేస్తారు. దాంతో శరీరం డీహైడ్రేషన్‌గా మారుతుంది. మళ్లీ మళ్లీ దాహం వేస్తుంది.

అజీర్తి సమస్య: జీర్ణవ్యవస్థలోని కొన్ని సమస్యలు కూడా అధిక దాహాన్ని కలిగిస్తాయి. కొన్నిసార్లు చాలా స్పైసీ ఫుడ్ తినడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. దీనివల్ల ఎక్కువ నీరు తాగుతారు.

విపరీతమైన చెమట: అధిక చెమట కారణంగా తరచుగా దాహం వేస్తుంది. అధిక చెమట వలన శరీరం డీహైడ్రేషన్‌కు గురవుతుంది. దీంతో మళ్లీ మళ్లీ దాహం వేస్తుంది.

## 'అల్లం' తొక్క తీసి ఉపయోగించాలని తెలుసా మీకు?



అల్లంలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్లు మీ శరీరంలోని రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తుంది. ఇమ్యూనిటీ పెంచడమే కాదు.

అల్లం నీరుతో మరెన్నో ప్రయోజనాలు ఉన్నాయి. విటమిన్ సి, మెగ్నీషియం, ఎన్నో మినరల్స్ కలిగిన అల్లం శరీరానికి మేలు చేస్తుంది. ఇక చాలామంది కీళ్ల నొప్పులు, ఇతర నొప్పులతో బాధపడుతుంటారు.అయితే ఎలాంటి నొప్పులను అయినా తగ్గించే గుణం అల్లానికి ఉంది. అందుకే ప్రతిరోజు అల్లం నీరు తాగితే నొప్పుల నుంచి ఉపశమనం పొందొచ్చు. అలాగే ప్రతిరోజు అల్లం నీరు తాగితే షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. అజీర్తితో బాధపడుతున్న వారు కూడా అల్లం రసాన్ని తాగితే ఉపశమనం కలుగుతుంది. మరియు అల్లంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్లు దగ్గు, జలుబు, గొంతు నొప్పి నుంచి త్వరగా కోలుకునేలా చేస్తాయి.

అయితే అల్లం మంచిదే కాని, అల్లం పై పొట్టును తీయకుండా వినియోగిస్తే మాత్రం సమస్యలు తప్పవంటున్నారు.

చాలా మంది అల్లాన్ని వేడినీటిలో కలిపి తాగేటప్పుడు తొక్క తీయకుండా వాడుతున్నారు. వాస్తవానికి అల్లం పై తొక్కలో విష పదార్థాలు ఉంటాయని, ఇవి ఆరోగ్యానికి హాని చేస్తాయని అంటున్నారు. అల్లం తొక్క తీసి ఉపయోగించాలని సూచిస్తున్నారు.

# బ్రేక్‌ఫాస్ట్‌గా పనికిరాని ఆరు ఆహారాలు



అల్పాహారం రోజంతా మనల్ని శక్తివంతంగా ఉంచడంలో సహాయపడుతుంది. అందుకే అల్పాహారం మానేయవద్దని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కానీ మనలో చాలా మంది అల్పాహారం కోసం తప్పుడు ఆహారం తీసుకుంటారు. చాలా మంది ప్రజలు పాలు, కార్న్‌ఫ్లేక్స్, వెన్న, బ్రెడ్‌ను తీసుకునే విధంగా అలవాటు పడ్డారు. కానీ అలాంటి ఆహారం వారి శరీరానికి ఎటువంటి మేలు చేయదు. అల్పాహారం తీసుకునేటప్పుడు ఇలాంటి పొరపాట్లు చాలా ఎక్కువ. అటువంటి పొరపాట్లను నివారించడం సరైన అల్పాహారాన్ని అనుసరించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం.

బ్రెడ్, వెన్న మాత్రమే మీరు ఆరోగ్యంగా ఉండేందుకు పరిష్కారం కాదు: పని ఒత్తిడి కారణంగా చాలామంది ఉదయం త్వరగా అల్పాహారం తీసుకుంటారు. చాలా మంది బ్రెడ్ జామ్ లేదా బ్రెడ్ అండ్ బటర్ తింటారు. కానీ ఇది అల్పాహారానికి తగినది కాదు. బ్రెడ్, వెన్న శీఘ్ర అల్పాహారం కోసం ఒక ప్రసిద్ధ ఎంపిక అయినప్పటికీ, ఇది శరీరంలో కార్బోహైడ్రేట్లు, సంతృప్త కొవ్వు పేరుకుపోయేలా చేస్తుంది. ఫలితంగా బరువు పెరగడం, రక్తంలో చక్కెర పెరగడం, కొలెస్ట్రాల్ వంటి ఆరోగ్య సమస్యలు కనిపించవచ్చు. నెయ్యి, ఉప్పు లేని వెన్నతో బ్రెడ్ టోస్ట్ తినడానికి ప్రయత్నించండి.

కార్న్‌ఫ్లేక్స్ ఆరోగ్యకరమైన ఆహారం కాదు: కార్న్‌ఫ్లేక్స్, మ్యూస్లీ మొదలైనవి ఆరోగ్యకరమైన అల్పాహారం అని చాలా మంది భావిస్తుంటారు. కొంతమంది వాటిని పాలలో కలుపుకుని తింటారు. మరికొందరు పండ్లు, డ్రైఫ్రూట్స్, గింజలు తింటారు. ఇది బరువు తగ్గడానికి మీకు సహాయం చేయదు. ఇవి సాధారణంగా కృత్రిమ స్వీటెనర్లు, ఇతర పదార్థాలను కలిగి ఉండే ప్యాక్ చేసిన ఆహారాలకు బదులుగా, మీరు ఇంట్లోనే ఆరోగ్యకరమైన గ్రానోలాను తయారు చేసి తినవచ్చు.

ఖాళీ కడుపుతో గ్రీన్ టీ: గ్రీన్ టీ కొన్నేళ్లుగా ఆరోగ్యం, ఫిట్‌నెస్ రంగంలో గుర్తింపు పొందింది. సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్ల కారణంగా ఇది జీవక్రియ, జీర్ణక్రియ, బరువు తగ్గడం, శరీరంలో గ్లూకోజ్ స్థాయిల నియంత్రణపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. అయితే ఈ గ్రీన్ టీని సరైన సమయంలో తీసుకోవడం చాలా ముఖ్యం. చాలా మంది ఖాళీ కడుపుతో గ్రీన్ టీ తాగుతుంటారు. ఇలా చేయడం వల్ల బరువు తగ్గే ప్రక్రియ వేగవంతం అవుతుందని వారు భావిస్తున్నారు. దురదృష్టవశాత్తు ఈ ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. గ్రీన్ టీలో టానిన్లు ఉంటాయి. ఖాళీ కడుపుతో తింటే శరీరంలో ఎసిడిటీ ఏర్పడుతుంది. ఇది కడుపు ఉబ్బరం, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలను కలిగిస్తుంది. అందుకే గ్రీన్ టీ సరైన ప్రయోజనాలను పొందడానికి అల్పాహారం తర్వాత తినడం మంచిది.

మిల్క్ షేక్‌లు లేదా స్మూతీస్‌లో కొన్ని పండ్లను జోడించడం వంటి దుష్ప్రభావాలకు కారణం కావచ్చు. పండ్ల వినియోగంతో రోజును ప్రారంభించడం ఆరోగ్యంగా పరిగణించబడుతుంది. అయితే, మీరు పండ్లను దేనితో తింటారు అనేది చాలా ముఖ్యం. మామిడిపండ్లు, అరటిపండ్లు, ఇతర సిట్రస్ పండ్లను పాలు, పెరుగుతో తినడం వల్ల మీ జీవక్రియకు అంతరాయం ఏర్పడుతుంది. పాల ఉత్పత్తులలో ప్రోటీన్లు, కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఇది నెమ్మదిగా జీర్ణమవుతుంది. దీనితో పండ్లను జోడించడం వల్ల జీర్ణం కావడం కూడా ఆలస్యం అవుతుంది. ఇది కాలక్రమేణా కాలేయ వ్యాధికి కూడా దారి తీస్తుంది. మీరు అరటిపండు స్మూతీ లేదా మిల్క్‌షేక్‌ని తినాలనుకుంటే వ్యాయామం చేసిన తర్వాత తీసుకోవడం మంచిది. ఎందుకంటే ఆ సమయంలో ఈ రెండు మూలకాలలోని కార్బోహైడ్రేట్లు కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయ పడతాయి. కోల్పోయిన శక్తిని తిరిగి రికవరీ చేసుకోవచ్చు.

రసాలు మీరు అనుకున్నంత పోషకమైనవి కాకపోవచ్చు: చాలామంది తమ అల్పాహారాన్ని ఒక గ్లాసు తాజా పండ్ల రసంతో ముగిస్తుంటారు. ఇది ఆరోగ్యకరమని వారు భావిస్తున్నారు. కానీ పండ్లలోని అనేక ముఖ్యమైన ఖనిజాలు, ఫైబర్స్ జ్యూసింగ్ ప్రక్రియలో పోతాయి. అందుకే పండ్లలో లభించే అన్ని పోషకాలను పొందడానికి అల్పాహారంతో కనీసం ఒక తాజా పండ్లను తినండి.

గుడ్లు మాత్రమే పూర్తి అల్పాహారం కాదు: చాలా మంది అల్పాహారంగా గుడ్లు తింటారు. అది గిలకొట్టిన గుడ్లు లేదా ఆమ్లెట్ కావచ్చు. కానీ కేవలం గుడ్లు తినడం వల్ల శరీరానికి కావాల్సిన అన్ని పోషకాలు అందవు. గుడ్లలో ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్లు ఉన్నప్పటికీ, ఒకటి లేదా రెండు గుడ్లు మీ ఆకలిని తీర్చవు. ఇది కడుపులో అధిక ఆమ్లత్వం ఉత్పత్తికి దారితీస్తుంది. గుడ్లు మాత్రమే తినవద్దు. అల్పాహారంగా ఇతర ఆరోగ్యకరమైన ఆహారాలతో తినండి.

## ఉసిరిని తినకూడని వారున్నారని తెలుసా?



ఉసిరి తినడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి చాలా మందికి తెలుసు. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఉసిరిలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. అలాగే అనేక చర్మ జుట్టు సమస్యలను తొలగించడంలో కూడా సహాయపడుతుంది. కానీ ఉసిరి తినడం వల్ల లాభాల గురించే కాకుండా నష్టాల గురించి కూడా ఆలోచించారా? నిజమే కొందరిలో ప్రతిసారీ ఉసిరికాయ తినడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని చెబుతున్నారు.

**కాలేయ సంబంధిత సమస్యలు**

ఉసిరి రసం అనేక కాలేయ సంబంధిత పరిస్థితులకు హానికరం. ఉదాహరణకు దాని విటమిన్ సి, అధిక ఆమ్ల స్వభావం కాలేయ గాయం, నొప్పిని మరింత తీవ్రతరం చేస్తుంది. అందువల్ల కాలేయం దెబ్బతినడం, లివర్ సిర్రోసిస్ వంటి సందర్భాల్లో ఉసిరికి దూరంగా ఉండడం మేలు

**మూత్రపిండాలపై ప్రభావం ఇలా**

ఉసిరి రసం తాగడం వల్ల కిడ్నీ సంబంధిత సమస్యలున్న వారికి హానికరంగా మారుతుంది. ముఖ్యంగా ఈ రసం మూత్రవిసర్జన లక్షణాలతో నిండి ఉంది. అయితే ఇది మూత్రపిండాల వ్యాధి సమయంలో కొన్ని కణాలు, కణజాలాలను దెబ్బతీసే కొన్ని బయోయాక్టివ్ పదార్థాలను కూడా కలిగి ఉంటుంది. అందువల్ల, మీరు తీవ్రమైన మూత్రపిండ వ్యాధికి గురైతే ఉసిరి నుంచి దూరంగా ఉండడం మేలు.

**తక్కువ బీపీ ఉన్నవారు**

ఉసిరికాయ అధిక బీపీ ఉన్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది కాబట్టి, తక్కువ బీపీ ఉన్నవారికి ఇది హానికరం. ఇది రక్తపోటును తగ్గించడానికి, నిర్వహించడానికి గొప్ప సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కానీ ముఖ్యంగా హైపోటెన్షన్‌తో బాధపడుతున్నవారు ఉసిరి దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తునారు.

**గర్భధారణ సమయంలో దుష్ప్రభావాలు**

ప్రెగ్నెన్సీ సమయంలో ఉసిరికాయ జ్యూస్ తాగడం వల్ల మీకు చాలా రకాలుగా హాని కలుగుతుంది. ముందుగా ఇది ఆమ్లత్వం, పుల్లని త్రేన్పు సమస్యను పెంచుతుంది. అలాగే మీకు ఉబ్బరం సమస్య వచ్చే అవకాశం ఉంది. దీంతో పాటు మూత్రవిసర్జన లక్షణాలతో సమృద్ధిగా ఉండడం వల్ల నిర్జలీకరణ సమస్యకు దారితీస్తుంది. కాబట్టి గర్భధారణ సమయంలో ఉసిరి మంచిది కాదు కాబట్టి వీలైనంతగా దానికి దూరంగా ఉండాలి.

## సంక్షేమ పథకాల ద్వారా వీరనారాయణం గ్రామ ప్రజలకు 10,16,85,064 కోట్ల రూపాయిల లబ్ధి



**మాడుగుల, (విశాఖ సమాచారమ్):** మండలంలోని వీరనారాయణం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రెండవ రోజు పాల్గొన్న పంచాయతీరాజ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు.

మండలం లోని జమ్మాదేవి పేట గ్రామంలో శ్రీశ్రీశ్రీ గోసమాంబ అమ్మవారి పండగ మహోత్సవానికి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. వీరనారాయణం గ్రామంలో 17 రకాలైన సంక్షేమ పథకాల ద్వారా 4,134 మంది లబ్ధదారులకు 10,16,85,064 కోట్ల రూపాయల లబ్ధి చేకుర్చామని తెలిపారు. రెండు రోజులలో ఉపముఖ్యమంత్రి 1,054 గృహాలను సందర్శించిన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని గడప గడపకు తెలియజేసారు. అనంతరం వీరనారాయణం నుండి సి.హెచ్.గదబూరులో 48లక్షల రూపాయలతో నిర్మించిన తారురోడ్డును ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ ఎంపిపి, వైస్ ఎంపిపి, ఎమ్మార్వో, ఎంపిడిఒ మండల గ్రామ స్థాయి అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగన్నాథునికి పట్టు వస్త్రాలను సమర్పించిన పీలా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో మంగళవారం శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర సందర్భంగా మాజీ శాసనసభ్యులు అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి స్వామీ వారి రథం లాగారు. ఈ సంధర్బంగా ఆలయ సభ్యులు అయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మళ్ళ సురేంద్ర, బొడ్డెడ జోగి నాయుడు, కర్రి బాబీ, పోలారపు త్రినాధ్, సబ్బవరపు గణేష్, కొణతాల రత్న కుమారి, వెంకటరావు, సూరే సతీశ్ కుమార్, దాడి జగన్, ఆకుల నానాజీ, వేగి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ప్రత్యేక హెూదాను వెంటనే ప్రకటించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు ఉదయం విశాఖపట్నంలోని మద్దిలపాలెం జంక్షన్లో ఏపీ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏపీ ప్రత్యేక హెూదా వెంటనే ప్రకటించాలని నిరసన తెలియజేశారు తలారి సురేష్. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తలారి సురేష్ మాట్లాడుతూ మరో ఆరు నెలల్లో ఆంధ్ర - తెలంగాణ పంచాయతీ ముగుస్తుందని, ఈ లోపుగా విభజన బిల్లులోని హామీలు వెంటనే అమలు చేయాలని పార్లమెంట్లో ప్రకటించి, అమలు చేయకుండా మిగిలిపోయిన ప్రత్యేక హెూదా వెంటనే అమలు చేయాలని, పోలవరం, రాజధాని రైల్వే జోన్, ఇతర పెండింగ్ ప్రాజెక్టులన్నీ వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం నుండి ఇంతవరకు ఏ ఒక్క స్పష్టమైన హామీ రాలేదని పైగా వాళ్ళు వట్టి చేతులతో విశాఖపట్నం వచ్చి ప్రచార ఆర్భాటంగా సభలు నిర్వహిస్తున్నారు తప్ప ఏపీ పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జెటి రామారావు, గిద్దా శ్రీనివాస్ నాయుడు, ఏపీ నాయుడు, సైదావళి, భత్తుల నీలకంఠం, కే దానయ్య, జి సుమతీ తదితరులు పాల్గొన్నారు.

## పురోహిత పరీక్షలు

ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య వారి నిర్వాహణలో, చిత్తూరు జిల్లా వారి సారథ్యంలో తిరుపతి మహా పుణ్యక్షేత్రంలో జులై 25, 26 వ తేదీలలో పురోహిత/స్మార్త పరీక్షలు నిర్వహింపబడును. ఈ పరీక్షలో పాల్గొన్న బ్రాహ్మణ పురోహితులకు వారి వారి సూత్రానుసారంగా పరీక్ష నిర్వహించి, వారి సామర్థ్యాన్ని అనుసరించి గొప్ప పట్టా ప్రదానోత్సవం చేయబడును. పట్టాతో పాటుగా వారికి బిరుదము కూడా ప్రదానము చేయబడును. కావున ఈ సదావకాశం అందరూ సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరుతున్నాము. ఈ పరీక్షలకు ఇరు తెలుగు రాష్ట్రాలతో పాటు యావత్ తెలుగు బ్రాహ్మణ పురోహితులు హాజరుకావచ్చును. పరీక్ష విధానం మౌఖిక పరీక్ష మాత్రమే. పరీక్ష ఇవ్వగోరు అభ్యర్థులు వెనువెంటనే ఈ వెబ్సైట్ http://appurohitabrahmanasamakhya.com/en/form/apply-exam ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను. పరీక్షకు ఎటువంటి ఫీజు లేదా రుసుము లేదు.

# అంతుచిక్కని రహస్యం - పూరీ ఆలయం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పూరీ జగన్నాథ స్వామి ఆలయంలో ఉన్న ప్రతి ఒక్కటి రహస్యమే. అందుకే పూరీ జగన్నాథ స్వామిని భక్తులు అంతలా ఆరాధిస్తారు. ఇంతకీ పూరీ జగన్నాథ్ ఆలయంలో ఉన్న రహస్యాలేంటో ఓసారి తెలుసుకోండి.

ముఖ్యంగా చెప్పుకోవాల్సింది అక్కడ ఉన్న 65 అడుగుల ఎత్తయిన పిరమిడ్ నిర్మాణం. అక్కడ ఉండే స్తంభాలు, గోడలు అన్నీ ప్రత్యేకతతో కూడుకున్నవే.

**జెండా:** ఈ ఆలయ గోపురం పైన ఉండే జెండాకు కూడా ప్రత్యేకత ఉంది. మామూలుగా ఏ గుడికి కట్టిన జెండా అయినా సరే గాలి ఎటువైపు ఉంటే అటువైపే ఊగుతుంది. కానీ ఇక్కడి జెండా మాత్రం గాలి వస్తున్న వైపు కాకుండా వ్యతిరేక దిశలో ఊగుతుంది.

**చక్రం:** పూరీ జగన్నాథ్ ఆలయం చాలా ఎత్తులో ఉంటుందని తెలిసిందే. ఆ గోపురం పైన ఓ సుదర్శన చక్రం ఉంటుంది. మీరు పూరీలో ఎక్కడ ఉండి అయినా సరే ఆ సుదర్శన చక్రాన్ని చూస్తే అది మీ వైపే తిరిగినట్టు కనిపిస్తుంది. అది ఆ చక్రం ప్రత్యేకత.

**అలలు:** సాధారణంగా అన్ని చోట్ల పగటి పూట వీచే గాలి సముద్రం నుంచి భూమి వైపునకు ఉంటుంది. సాయంత్రం పూట భూమి వైపు నుంచి సముద్రం వైపునకు వీస్తుంది. కానీ పూరీలో మాత్రం అంతా వ్యతిరేకం. దానికి విభిన్నంగా గాలి వీస్తుంది.

**పక్షులు:** జగన్నాథ ఆలయం పైన పక్షులు ఎగరవు. ఆలయం పైకి పక్షులు వెళ్లవు. పక్షులు ఎందుకు అక్కడ ఎగరవు అనే విషయం మాత్రం ఎవ్వరికీ అంతు పట్టడం లేదు. ఎంతో మంది దీనిపై అధ్యయనం చేసినా కనుక్కోలేకపోతున్నారు.

**గోపురం నీడ:** జగన్నాథ ఆలయం ప్రధాన ద్వారం గోపురం నీడ ఎవ్వరికీ కనిపించదు. సూర్యుడు వచ్చినా కూడా అది కనిపించదు. పగలు అయినా సాయంత్రం అయినా ఏ సమయంలో కూడా ఆ గోపురం నీడ మాత్రం కనిపించదు. దీని నిర్మాణం అలా ఉంటుందా? లేక దేవుడి మహిమ వల్ల ప్రధాన ద్వారం గోపురం నీడ కనిపించదా? అనేది మాత్రం అంతు చిక్కడం లేదు.

**ప్రసాదం వృథా చేయరు:** పూరీ జగన్నాథ్ ఆలయంలో తయారు చేసిన ప్రసాదాన్ని కొంచెం కూడా వృథా చేయరు. మొత్తం తినేస్తారు.

**అలల శబ్దం:** సింహద్వారం నుంచి ఆలయంలోకి ప్రవేశించే సమయంలో ఒక అడుగు గుడి లోపలికి పెట్టగానే సముద్రంలో నుంచి వచ్చే శబ్దం వినిపించదు. కానీ అడుగు బయటపెట్టగానే అలల శబ్దం వినిపిస్తుంది

**రథ యాత్ర:** పూరీ జగన్నాథ్ ఆలయంలో అతి ముఖ్యమైంది ఇదే. పూరీ రథ యాత్ర. ఈ రథ యాత్రలో రెండు రథాలు ఉంటాయి. శ్రీమందిరం, గుండిజా ఆలయానికి మధ్యలో ప్రవహిస్తున్న నదిని దాటి వెళ్లాలి. అందుకే రెండు రథాలను ఉపయోగిస్తారు. మొదటి రథం నది ఇవతలి ఒడ్డు వరకు తీసుకెళ్తుంది. అక్కడ మూడు చెక్క పడవల్లో దేవతలు నది దాటుతారు. అక్కడి నుంచి మరో రథంలో దేవుళ్లను గుండిజా ఆలయానికి తీసుకెళతారు.

**రథాలు :** పూరీ వీధుల్లో శ్రీకృష్ణుడు, బలరాముడి విగ్రహాలను రథంలో ఊరేగిస్తారు. ఆ రథం సుమారు 45 అడుగుల ఎత్తు, 35 అడుగుల వెడల్పు ఉంటుంది. ఈ రథానికి 16 చక్రాలు ఉంటాయి.



**బంగారు చీపురు:** రథ యాత్రకు ముందు బంగారు చీపురుతో రథాల ముందు ఊడ్చుతారు. ఆ తర్వాత వాటిని తాళ్లతో లాగుతారు.

**విగ్రహాలు:** ఈ గుడిలోని శ్రీకృష్ణుడు, సుభద్ర, బలరామ విగ్రహాలను చెక్కతో తయారు చేశారు.

**గుండీజా ఆలయం:** ప్రతి సంవత్సరం ఇక్కడ జరిగే రథ యాత్రలో విశిష్టత ఏంటంటే గుండీజా ఆలయానికి ఊరేగింపు రాగానే రథం తనంతట తానే ఆగిపోతుంది. దాన్ని ఎవ్వరూ ఆపరు. ఇది కూడా ఇప్పటికీ ఓ అంతుచిక్కని రహస్యం లాగానే ఉండిపోయింది.

**దేవుడికి ప్రసాదం:** పూరీ జగన్నాథుడికి 56 రకాల ప్రసాదాలు సమర్పిస్తారు. ఆ ప్రసాదాలకు కూడా విశిష్ట చరిత్ర ఉంది. ఆలయ సంప్రదాయం ప్రకారం వాటిని మట్టి కుండల్లో వండుతారు. దేవుడికి సమర్పించడానికి ముందు ఆ ప్రసాదాల్లో ఎటువంటి వాసన ఉండదు. రుచి కూడా ఉండదు కానీ దేవుడికి సమర్పించిన తర్వాత ఆ ప్రసాదాలు ఘుమఘుమ లాడుతాయి. ఎంతో మధురంగా ఉంటాయి ప్రసాదాలు.

# అనకాపల్లి పట్టణ సుందరీకరణకు నడుం బిగించిన మంత్రి అమర్నాథ్

## సుదీర్ఘ సమస్యల పరిష్కారానికి చర్యలు-జీవీఎంసీ అధికారులతో మంత్రి సమీక్ష

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పట్టణ సుందరీకరణతో పాటు, సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ నడుం బిగించారు. జివిఎంసి కమిషనర్ సాయి కాంత్ వర్మ , మంత్రి అమర్నాథ్ అనకాపల్లికి చెందిన జీవీఎంసీ అధికారులతో స్థానిక సర్క్యూట్ హౌస్ లో సోమవారం సమీక్ష నిర్వహించారు. విలీన గ్రామాలకు అమృత పథకం కింద కేటాయించిన పథకం, మంచినీటి పథకానికి ఇప్పటికే రైల్వే, ఎన్.హెచ్ ఫైవ్ నుంచి అనుమతులు లభించినందున పనులు వేగవంతం చేయాలని మంత్రి అమర్నాథ్ అధికారులు ఆదేశించారు.

జలగలమధుము వద్ద నుండి నుంచి అనకాపల్లి పట్టణంలోకి వెళ్లే రహదారిని సుందరీకరించాలని మంత్రి అమర్నాథ్ అధికారులను ఆదేశించారు. ఈ రోడ్డుకు ఇరువైపులా కాలువలను నిర్మించాలని, రోడ్డు మధ్య డివైడర్లను, సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అదేవిధంగా పెరుగు బజారు రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని, ఇప్పటికే 998 మంది విస్తరణకు అనుకూలంగా స్పందించడం వల్ల ఆయా కట్టడాలను వెంటనే తొలగించాలని మంత్రి సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే అనకాపల్లి పట్టణానికి మంజూరైన పైపులైను నిర్మాణ విషయమై అధికారులను అమర్నాథ్ ప్రశ్నించగా ఈ ఏడాది అక్టోబర్ 31వ తేదీ నాటికి ఈ పనులు పూర్తి చేస్తామని బదులిచ్చారు. హైవే నుంచి వల్లూరు రోడ్డు అభివృద్ధి పనులను సత్వరం చేపట్టాలని సూచించారు.

ఇదిలా ఉండగా అనకాపల్లి పట్టణానికి 32 హైమాక్స్ పోల్స్ మంజూరు చేశారు కానీ వాటికి విద్యుత్ దీపాలను అమర్చక పోవడం పట్ల మంత్రి అమర్నాథ్ అసహనం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన అధికారులు వివరణ ఇస్తున్న



సమయంలో మున్సిపల్ కమిషనర్ సాయి కాంత వర్మ జోక్యం చేసుకుని లైట్లుకు సంబంధించి ప్రత్యేక టెండర్లు పిలవాలని, అందుకు అవసరమైన 20 లక్షల రూపాయలు నిధులను తాను మంజూరు చేస్తానని చెప్పారు. చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న విలీన గ్రామాల్లోని కొప్పాక వద్ద మురుగునీటి సమస్యపై మంత్రి అమర్నాథ్ ప్రత్యేక దృష్టి సారించి, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. దీనిపై సంబంధిత అధికారులు మాట్లాడుతూ మురుగునీరు పోయేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తామని చెప్పారు. అలాగే విలీన గ్రామమైన రాజుపాలెం సూర్యనారాయణ స్వామి ఆలయం వద్ద వర్షాకాలంలో వర్షపు నీరు నిలిచిపోతోందని దీనివల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అమర్నాథ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ఆ ప్రాంతంలో వర్షపు నీటి కాలువను నిర్మించి ఈ సమస్యని పరిష్కరించాలని అమర్నాథ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా నూకాలమ్మ ఆలయం ఆర్చి నుంచి పూడిమడక వెళ్లే రహదారిని విస్తరించడానికి ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేశామని అందుకు అధికారులు మార్గాన్ని సుగమం చేయాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. అనకాపల్లిలో గ్యాస్ ఆధారిత బరియల్ గ్రౌండ్ పనులు పూర్తికాలేదన్న విషయాన్ని మంత్రి



అమర్నాథ్ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లారు. పెండింగ్ పనులు పూర్తి చేయడానికి మళ్లీ టెండర్లు పిలవాలని కమీషనర్ వర్మ అధికారులకు సూచించారు. అలాగే పట్టణంలోని అన్నమయ్య, శాంతి పార్కుల నిర్వహణ సరిగా లేదని, దీనిపై సంబంధిత అధికారులు స్థానికుల సహకారం తీసుకుని పార్కులను సుందరంగా తీర్చిదిద్దాలని కోరారు. అనకాపల్లి పట్టణానికి సంబంధించిన డంపింగ్ యార్డ్ అంశంపై మంత్రి మాట్లాడుతూ యార్డును వేరేచోట ఏర్పాటు చేయాలని సూచించారు. అనకాపల్లి నుంచి పెందుర్తి వెళ్లే మార్గంలో ఎక్కడైనా డీ పట్టా భూమి లభ్యమైతే దానిని తీసుకొని అక్కడ గార్బేజ్ లిఫ్టింగ్ స్టేషను నెలకొల్పాలని ఆదేశించారు. 82వ వార్డులోని రజక సామాజిక భవనం, శ్రీరామ్ నగర్ లోని ఎస్సీ కమ్యూనిటీ హాలుల టెండర్ ప్రక్రియను పూర్తి చేసి నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.

**సిబ్బంది తీరుపై మంత్రి అసహనం**

అనకాపల్లి మున్సిపల్ కార్యాలయంలో పనిచేసేందుకు వచ్చే సిబ్బంది పూర్తిగా మనసుపెట్టి పనిచేయడం లేదని, కొద్ది సమయం మాత్రమే కార్యాలయంలో ఉంటున్నారని మంత్రి అమర్నాథ్ అసహనం వ్యక్తం చేశారు. గతంలో అనకాపల్లి, విశాఖపట్నంలో కలిసి ఉండేది. కానీ ఇది ఇప్పుడు జిల్లా కేంద్రమైంది. పట్టణంలో సమస్యలు కూడా పెరుగుతున్నాయి. ఇటువంటిప్పుడు సిబ్బంది పూర్తిస్థాయిలో అనకాపల్లి కార్యాలయంలో ఉండి సమస్యలు పరిష్కరించవలసిన అవసరం ఉంది. ఇందుకు తగ్గట్టుగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ వర్మను మంత్రి అమర్నాథ్ కోరారు. ఉత్సాహంగా పనిచేసేవారిని అనకాపల్లి కార్యాలయానికి పంపించాలని మంత్రి అమర్నాథ్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవం



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 76 వార్డ్ గోపాల్ రెడ్డి నగర్‌లో వేంచేసి ఉన్న గ్రామ దేవత శ్రీ దుర్గమ్మవారి పండగ మహోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది అని గాజువాక బీజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నర్సింగరావు అన్నారు. గోపాల్ రెడ్డి నగర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అధితిగా కర్ణం రెడ్డి నర్సింగరావు పాల్గొని మాట్లాడుతూ సనాతన ధర్మాలకు, ఆచార వ్యవహారాలకు, గ్రామ దేవతల పండగలు పట్టు కొమ్మలు అని అన్నారు. ఉదయం నుండే అమ్మవారికి వేద మంత్రాల నడుమ ప్రత్యేక పూజలు జరిగాయని, భక్తులు పెద్ద సంఖ్యలో దర్శనానికి విచ్చేసారన్నారు. సాయింత్రం కోలాటలు, బాజా భజంత్రిలతో అమ్మవారి ఊరేగింపు ఉంటుంది అన్నారు. అమ్మవారు ఎంతో మహిమ గలదని ఇక్కడ అమ్మవారిని దర్శించుకొని ఏ కోరిక కోరినా తక్షణమే సిద్ధిస్తుందని ప్రజలు విశ్వాసిస్తారన్నారు. అమ్మవారు దయవల్లే ఈ గ్రామం ఇక్కడ ప్రజలు సుఖ సంతోషాలుతో ఉన్నారు అన్నారు.

దుర్గమ్మ తల్లిని దర్శించుకోవడం కోసం చుట్టు పక్కన ఉన్న గ్రామ ప్రజలు కూడా పెద్ద ఎత్తున వస్తారు అని, కోరికలు తీర్చే కల్పవల్లి గా అమ్మ వారు వెలిసింది అన్నారు. ఆలయ కమిటీ పెద్దలకు పదివేల రూపాయల విరాళం అందజేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, నాగేశ్వరరావు, దానేష్ దిలీప్ వర్మ , తోకడా గంగాధర్, సంతోష్, గణేష్, కృష్ణ, జోసెఫ్, శ్రీను మూర్తి సోములు, వెంకట్రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దారును మర్యాదపూర్వకంగా కలిసిన జడ్పిటిసి రాజు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన పి.కనకారావును జడ్పిటిసి, మరియు జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సభ్యులు పి.ఎస్.రాజు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితో పాటు వైస్ ఎంపీపీలు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, సర్పంచులు వెన్నెల అప్పారావు, కల్పన, రాజశేఖర్, ఎంపీటీసీలు సప్ప, సన్యాసిరావు, కన్నూరు శ్రీను మరియు నాయకులు బుగిడి గోవిందరావు, నందవరపు శ్రీను, బండారు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటీసీ నిధులతో బోర్ పనులు ప్రారంభించిన దొండ రాంబాబు

**రావికమతం/బుచ్చియపేట, (విశాఖ సమాచారమ్):** బుచ్చియ పేట మండలం పొట్టి దొర పాలెం గ్రామంలో చోడవరం శాసన సభ్యులు కరణం ధర్మ శ్రీ ఆదేశాలతో జిల్లా జెడ్పీటీసీలు ఫోరం అధ్యక్షులు బుచ్చియ్యపేట మండల జడ్పీటీసీ దొండ రాంబాబు జెడ్పీటీసీ నిధులతో కర్రీ వారి కళ్లాలు వద్ద బోరింగ్ ప్రారంభించారు. ఎప్పటి నుండో ఈ ఎర్ర వాయి ప్రాంతంలో ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడుతూ గౌరవ జెడ్పీటీసీని కోరగా తక్షణమే స్పందించి ఈ ఏర్రవాయి ప్రాంత ప్రజల దాహం తీర్చారు. గ్రామంలోని పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ, త్రాగు నీటి కష్టాలు తీర్చి మండలంలోని పేద ప్రజలకు పెద్ద పీట వేస్తూ మరింత అభివృద్ధి కార్యక్రమలను మునుముందు చేస్తానని అయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యశోద, అప్పల నాయుడు, యాదవ సంఘ ప్రధాన కార్యదర్శి (ఉప సర్పంచ్) గుద్దేటి శ్రీనివాస్, ఎక్స్ సర్పంచ్ ధర్మిశెట్టి నాగరాజు, ఎక్స్ కోపరేటివ్ కోసిరెడ్డి మహాదేవుడు, సిరిసాల వెంకట్రావు, గండివు రాజు, ధర్మిశెట్టి వెంకటరమణ కోసిరెడ్డి బాబ్జీ పలువురు గ్రామ



ప్రజా ప్రతినిధులు, ఆయా ప్రాంత రైతులు, తదితరులు పాల్గొని జడ్పీటీసీ దొండ రాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# 22 నుండి ఇంటింటికీ కేంద్ర పథకాలు



గాజువాక, (విశాఖ సమాచారమ్): గాజువాక పాతకర్నవానిపాలెం బీజేపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన శక్తికేంద్ర ప్రముఖులు ఆ పై స్థాయి నాయకుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా ఇన్‌చార్జ్ పుట్టా గంగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ బూత్ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పదకొండు మందితో నియోజకవర్గంలో గల 305 బూత్‌లకు కమిటీల ఏర్పాటును వెంటనే పూర్తి చేయాలని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా ప్రతి మండలంలో చేయాలని అన్నారు. ప్రధాని మోదీ తొమ్మిదేళ్ల సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇరవై రెండో తేదీ నుండి ఇంటింటికి వెళ్ళి ప్రజలకు వివరించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం తమ స్టిక్కర్లు వేసుకుంటోందని విమర్శించారు. కార్యక్రమంలో ఎన్.ఎఫ్.డి.బి మెంబరు సిరసపల్లి నూకరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శులు పాలిమేర శ్రీను, దిలీప్ వర్మ, ధనేష్, జిల్లా ఉపాధ్యక్షులు శశిధరన్ పిళ్లై, వర్రి లలిత, జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి బొండా యల్లాజీ రావు, మండల అధ్యక్షులు బొండా శ్రీదేవి, కిలాని ముసలయ్య, అప్పలరాజు, తాతారావు, పేర్ల అప్పారావు, నాగేశ్వరరావు, గరికిన పైడిరాజు, మాధవి, లావణ్య, వరలక్ష్మి, రంజిత్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలోవ రిజర్వాయర్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కళ్యాణలోవ రిజర్వాయర్ అభివృద్ధి పనుల కొరకు ఎంపీ లాండ్స్ నిధులను మంజూరు చేయాలని కోరుతూ చోడవరం నియోజకవర్గం, రావికమతం మండలం, దొండపూడి గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణలోవ రిజర్వాయర్ చైర్మన్ గంటిరెడ్డి రాము, దొండపూడి గ్రామ సర్పంచ్ తాత బాబు, దొండపూడి గ్రామ ఉపసర్పంచ్ రాజారావు, ఇరిగేషన్ జేఈ సత్యనారాయణ దొర, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ధర్మశ్రీని నిలదీసిన సాధన కమిటీ

రావికమతం, (విశాఖ సమాచారమ్): రావికమతం మండలం చీమలపాడు గ్రామంలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు. ఈ సమయంలో జనసేన పార్టీకి చెందిన కొత్తేమ్ అప్పారావు, స్థానిక చీమలపాడు ఉప సర్పంచ్ గోరా సంజీవులు, ఎమ్మెల్యే పై ప్రశ్నల వర్షం కురిపించారు. 5 షెడ్యూల్ సాధన కమిటీ తరపున మాట్లాడుతూ నాన్ షెడ్యూల్ గిరిజన ప్రాంతంగా ప్రకటించాలని ప్రకటించాలని, ఐటీడీఏ ఏర్పాటు చేయాలని, త్రాగు నీరు ఏర్పాటు చేయాలనీ, విద్యుత్ కోతలు ఎక్కువగా ఉన్నాయని, చీమల పాడు పంచాయతీని నో - మైనింగ్ జోన్‌గా ప్రకటించాలని, ఎన్నికల ముందు గుడికి 10 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచారాని, తదితర అంశాలపై నీలాదిశారు. తదుపరి ఎమ్మెల్యే డౌన్ డౌన్ అని నినాదాలు చేశారు.

## సీఎం చేతుల మీదుగా రాష్ట్ర క్విజ్ ఛాంపియన్‌షిప్ అవార్డు అందుకున్న శ్రావణ్‌కుమార్



నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): మంగళవారం విజయవాడలో జరిగిన జగనన్న అణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా ఆంధ్ర రాష్ట్ర క్విజ్ ఛాంపియన్‌షిప్ అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా నర్సీపట్నం మున్సిపాలిటీ కొత్తవీధికి చెందిన ఒమ్మి శ్రావణ్ సాయి కుమార్ అందుకున్నారు. దీంతో శ్రావణ్ సాయి కుమార్‌ను పలువురు అభినందించారు.

# అనకాపల్లిలో కన్నుల పండువగా శ్రీ జగన్నాథుని రథయాత్ర



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి గవరపాలెం శ్రీ జగన్నాథ స్వామి వారి రథయాత్ర సోమవారం ఉదయం భక్తుల కోలాహలం మధ్య అత్యంత ఘనంగా ప్రారంభమైంది. సుభద్రా బలభద్ర సమేత జగన్నాథ స్వాములను రథంపై, ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనకాపల్లి శాసనసభ్యులు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బివి సత్యవతి ముఖ్య అతిథులుగా పాల్గొని రథయాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో వైకాపా అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకుడు దాడి రత్నాకర్ అచ్యుత దంపతులు, కార్పొరేటర్ పీలా లక్ష్మి సౌజన్య రాంబాబు దంపతులు, కొణతాల నీలిమ భాస్కర్ దంపతులు పాల్గొన్నారు. అంతకుముందు స్వామివారికి సుప్రభాత సేవ అనంతరం రథంలో స్వామివారిని ప్రత్యేక అలంకరణ చేశారు, మంత్రి గుడివాడ అమర్నాథ్, పార్లమెంట్ సభ్యురాల సత్యవతి విష్ణుమూర్తి దంపతులు, వైసిపి పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ దంపతులకు, ఆలయ నిర్వహకులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రథయాత్రను ప్రారంభించారు. జగన్నాథ స్వామి రథోత్సవం గవరపాలెం, సంత బయలు, చిన్న రామస్వామి గుడి, పెద్ద రామస్వామి గుడి, పార్క్ సెంటర్, మెయిన్ రోడ్, చింతా వారి వీధి, పెరుగు బజార్ , గాంధీభవన్ జంక్షన్, మల్ల వీధి మీదగా గూడ్స్ రోడ్డు వద్ద ఉన్న ఇంద్రద్యుమ్న హాలుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కీర్తి ఆదినారాయణ, ఆలయ మాజీ చైర్మన్ దాడి ఈశ్వరరావు, భక్తులు తదిరులు పాల్గొన్నారు. జగన్నాథ స్వామి ఆలయంలో రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం అతి వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలుతో తిలకించారు.

# 40వ వార్డులో పట్టాలు పంపిణీ చేసిన వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంలో బాగంగా పశ్చిమ నియోజకవర్గం 40వ వార్డులో లబ్ధిదారులకు, ప్రియతమ నేత విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త
**ఆడారి ఆనంద్ కుమార్**
ఆదేశాల మేరకు ఏకేసి 1 సచివాలయం వారి ఆద్వర్యంలో 40వ వార్డు కార్పొరేటర్ లిగుండపు నాగేశ్వరరావులి ముఖ్యఅతిథిగా పాల్గొని ఏకేసి కాలనీలో ఇళ్ల పట్టాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి అక్క చెల్లెమ్మలకి సొంత ఇంటి కల నిజం చేయాలని దృఢసంకల్పంతో మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలని ఆశయంతో ఈ పట్టాలు అందజేయడం జరుగుతుందని ఎవరికైనా రాకపోవడం జరుగుతే అనర్హులుగా గుర్తించడం వల్లనే వారికి ఇవ్వలేకపోవడం జరుగుతుందని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని

ఆడారి ఆనంద్ కుమార్‌తోనే పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని త్వరలోనే రేకు షెడ్ల స్థానంలో లిఆనంద్ గారులి చొరవతో పక్క గృహాలు నిర్మించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# గుర్రం ఎక్కి స్వారీ చేసిన ఎమ్మెల్యే ధర్మశ్రీ





రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో చీమలపాడు పంచాయతీ చీమలపాడు గ్రామంలో సోమవారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చోడవరం శాసన సభ్యులు, ప్రభుత్వవిప్ కరణం ధర్మశ్రీ హాజర య్యారు. అక్కడ నుండి చలిసింగం ప్రాంతానికీ వెళ్లే సమయంలో రోడ్డు మార్గం సరిగా లేదని, గిరిజనులు కొంతమంది అతనిని ఆపివేసి, గుర్రంపై ఎక్కించి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి గుర్రం పై తీసుకొని వెళ్లారు. ఈ విషయమై చోడవరం శాసనసభ్యులు మాట్లాడుతూ గిరిజనుల యొక్క సంస్కృతి, సాంప్రదాయాలు భారతదేశంలో విభిన్నమైనవి అని వీటిని మనం అందరం గౌరవిస్తూనే ఉండాలన్నారు. 'వారందరి అభ్యర్థన మేరకే గుర్రంపై ప్రయాణించానని, ఇది ఒక మంచి అనుభూతి' అని అన్నారు. గిరిజన గ్రామాల్లో ఇప్పటికే కొన్ని గ్రామాలకు తారు రోడ్లు పూర్తి అయ్యాయని ఇంకా మిగిలిన గ్రామాలకు కూడా తారు రోడ్లు వేసేందుకు, బీటీ రోడ్లు వేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు.

# సొంత నిధులతో పాక్షిక డ్రైన్ పనులు



రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో కవగుంట గ్రామంలో సిసి రోడ్డుకి ఇరువైపులా సైడ్ కాలువ లేకపోవడంతో ఇళ్లలో వాడకం నీరు రోడ్డు మీద నుంచి పారడాన్ని గమనించి, సర్పంచ్ దాసరి సూర్య కుమారి వరహాలు రోడ్డు పక్కనుంచి పాక్షిక డ్రైను పనులను ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సాసబిల్లి దేవుళ్ళు ఇంటి దగ్గర నుంచి రేణం పెంటారావు ఇంటి వరకు రోడ్డుపైనే వాడుక నీరు పారడంతో తక్షణమే స్పందించి డ్రైన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. అయితే ప్రజలు అసౌకర్యానికి గురికాకుండా ఉండాలన్న ఉద్దేశంతో ఈ చర్యను చేపట్టినట్లు తెలిపారు. సిసి రోడ్డుపైన నిత్యం నీరు పారడంతో ఆ రహదారి గుండా వెళ్లే పాదచారులు, వాహన చోదకులు పలు ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. రోడ్డు పై నీరు పారడంతో రోడ్డు నాచు పట్టడం కారణంగా పాదచార్లు జారీ పడిపోయే పరిస్థితి నెలకొనేదన్నారు. ఆ ఇబ్బందుల నుంచి బయటపడేందుకు తగు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. దీంతో ఆయా ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నట్లు అయిందని అన్నారు. ఈ పనులకు సంబంధించి ఎటువంటి నిధులు లేకపోయినప్పటికీ సొంత నిధులతో పనులను చేపట్టామని తెలిపారు. కనీసం పారిశుధ్య పనులకు అయినా సరే ప్రభుత్వం నుంచి గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయకపోతే గ్రామ పంచాయతీలు అపారిశుధ్యంతో మురికి కాలువలతో గ్రామాలు అస్తవ్యస్తంగా తయార వుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రతి గ్రామపంచాయతీకి పారిశుధ్య పనుల నిమిత్తం అయినా నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# అదనపు కరెంటు చార్జీల భారాలు తగ్గించాలి



నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రజలపై అదనపు కరెంటు చార్జీల భారాలు తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ డిమాండ్ చేశారు. నర్సీపట్నం కృష్ణాప్యాలస్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపు మేరకు అఖిలపక్ష ప్రజా పార్టీలు, ప్రజాసంఘాలు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి. గురుబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట రమణ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర్ రెడ్డి పరిపాలనలా ఉంటుందేమో అని జగన్‌మోహన్‌రెడ్డిని నమ్మి ప్రజలు మోసపోయారన్నారు. ఒక్కసారి అవకాశం కల్పించమని అడిగి గ్యాస్, పెట్రోలు, నిత్యవసర ధరలు, బస్సు చార్జీలు ఇష్టారాజ్యంగా పెంచుకుంటూ, మరోపక్క ప్రజలపై ఆరు స్లాబులు కుదించి అదనపు కరెంటు చార్జీల భారాలు మోపుతూ స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రతిపాదన విరమించుకోవాలనీ, లేని పక్షంలో ప్రజలు ఎన్ని ఓట్లు పథకాలు పెట్టినా రానున్న ఎన్నికల్లో గద్దె దింపుతారన్నారు. కాంగ్రెస్ పీసీసీ సభ్యులు మీసాల సుబ్బన్న మాట్లాడుతూ ప్రైవేట్ కంపెనీ వ్యక్తులకు అమ్ముడుపోయి సామాన్యులు, పేద ప్రజలపై కరెంటు యూనిట్ చార్జీలు పెంచడం, దుర్మార్గమైన ఆలోచనలు చేయడం ఈ రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా పార్టీలు, ప్రజాసంఘాలు ఏకగ్రీవంగా తీర్మానించి ఈనెల జూన్ 30వ తేదీన విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర నిరసన ధర్నాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పారీలు, ప్రజా సంఘాల నాయకులు మాకిరెడ్డి రాము నాయుడు, కె.వి.సూర్యప్రభ, ఎల్.వి.రమణ, భవాని, తిరుమలరెడ్డి, నంగిన రమణ, జి.రాజు, మాణిక్యం, ఎ.సిద్ధ, జి.రాధాకృష్ణ, భాస్కరరావు, దొర, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామల్లేశ్వరి ఆలయంలో చీరల వేలం

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): నర్సీపట్నం శ్రీదుర్గా మల్లేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి సమర్పించిన చీరలకు మంగళవారం వేలంపాట నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ చెరుకూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో అమ్మవారి చీరల వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 5వేల చీరలు అమ్మకాల కోసం పెట్టామని, రూ.3లక్షల ఆదాయం వస్తుందని అంచనా వేశామన్నారు. ఈ వేలంపాటలో ఆలయ కార్యనిర్వాహణా ధికారి గంగారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# యోగా దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం, రోటరీక్లబ్స్ ఆఫ్ విశాఖపట్నం, ఏయూ యోగా కేంద్రం సంయుక్తంగా బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. ఏయూ సిల్వర్ జూబ్లీ మైదానంలో ఉదయం 6 గంటల నుంచి ఈ కార్యక్రమాలను నిర్వహిస్తారు. కార్యక్రమ వివరాలతో కూడిన పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్, యోగా విభాగం సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు భాను కుమార్, రోటరీ క్లబ్‌ల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలి



శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా వల్ల మానసిక ఒత్తిడి తగ్గి, శారీరక ఆరోగ్యం, జ్ఞాపకశక్తి, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ నెల 21వ తేదీన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఉదయం 06.00గం.ల నుండి 08.00గం.ల వరకు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు జరుగనున్నాయని, యోగా శిక్షణ కేంద్రాల వారు కూడా ఇందులో పాల్గొని యోగా వలన కలిగే ఉపయోగాల గురించి వివరించనున్నరని, ఈ ఏడాది వసుదైక కుటుంబం నినాదంతో యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యోగా శిక్షణ కేంద్రాల వారు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని ఒక ప్రకటనలో కోరారు.

## నీటి సమర్ధ వినియోగం పరంగా ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో ఐఎన్ఆర్ 2.6 కోట్ల బహుమతి ఛాలెంజ్‌ను ప్రారంభించిన డీసీఎం శ్రీరామ్ ఫౌండేషన్

**ఇండియా, (విశాఖ సమాచారమ్):** DCM శ్రీరామ్ ఫౌండేషన్ మరియు ది/నడ్జ్ ఇన్స్టిట్యూట్ యొక్క సెంటర్ ఫర్ సోషల్ ఇన్నోవేషన్, ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ కార్యాలయంతో కలిసి వ్యవసాయం మరియు నీటి సమర్థ వినియోగం పరంగా ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో INR 2.6 కోట్ల బహుమతి ఛాలెంజ్‌ను ప్రారంభించాయి. భారతదేశం యొక్క వ్యవసాయ-నీటి పర్యావరణ వ్యవస్థలో జనాభా స్థాయి పరిష్కారాలు %ఠ% ఆవిష్కరణలను అభివృద్ధి చేయడానికి, స్తబ్దుగా ఉన్న జీవనోపాధి అవకాశాలపై, ముఖ్యంగా చిన్న రైతుల కోసం భారీ ప్రభావం చూపే పరిష్కారాలను చూపేలా ప్రముఖ %ూస్త్రువషెష్ర ఠ% సోషల్ ఇంపాక్ట్ వ్యవస్థాపకులను ప్రోత్సహించడానికి ఈ సవాలు ప్రయత్నిస్తుంది,

భారతదేశంలోని 80% భూగర్భజలాలు వ్యవసాయానికి ఉపయోగించబడుతున్నాయి, అయితే ఇందులో 60% వినియోగం సరిగా జరగటం లేదు. పోషకాలు మరియు ఎరువుల వాడకంలో తప్పుగా రూపొందించబడిన పద్ధతులు అసమతుల్యత మరియు నేల క్షీణతకు దారితీశాయి, ఫలితంగా నీటి వినియోగం పెరిగి , భూగర్భజలాలు క్షీణించడం మరియు పంట దిగుబడిపై ప్రభావం చూపడం జరుగుతుంది. అందువల్ల, నీటికొరత, మంచినీటి వనరులను విచక్షణారహితంగా ఉపయోగించడం, నిలకడలేని వ్యవసాయ పద్ధతులు, అస్థిర మైన వర్షపాతం పై ఎక్కువగా ఆధార పడటం మరియు వాతావరణ మార్పులు వంటివి 600 మిలియన్లకు పైగా రైతులు నివసించే భారతదేశంలోని వ్యవసాయ రంగం పై తీవ్ర ప్రభావం చూపుతుంది.

రాబోయే DCM శ్రీరామ్ అగ్‌వాటర్ ఛాలెంజ్ కోసం, ది/నడ్జ్ ప్రైజ్ గణనీయంగా INR 2.6 కోట్ల విలువైన బహుమతిని కలిగి ఉంటుంది. ఇందులో విజేతకు INR 2 కోట్ల గ్రాండ్ ప్రైజ్ ఉంటుంది, ఇది స్థిరమైన వ్యవసాయ జోక్యాల కోసం అత్యంత ఉదారమైన గ్రాంట్ బహుమతుల్లో ఒకదానిని సూచిస్తుంది.

## జేఈఈ అడ్వాన్స్ డ్ 2023 పరీక్షలో టాప్ 100 లోపు 11 ర్యాంకులు సాధించి విద్యార్థులకు అద్భుతమైన విజయాన్ని అందించిన అన్ అకాడమీ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతదేశంలో అతిపెద్ద లెర్నింగ్ యాప్" మరియు ఫ్లాట్ ఫార్మ్" అనగానే అందరికి గుర్తుకువచ్చేది అన్ అకాడమీ. ఎందరో విద్యార్థుల పాలిట వరంగా, వారి కలలను నెరవేర్చే సంస్థగా రోజురోజుకి అభివృద్ధి చెందుతోంది. తాజాగా భారతదేశంలోనే అత్యంత కఠినమైన పరీక్షగా పేరుపొందిన జేఈఈ అడ్వాన్స్ డ్ 2023 పరీక్షలో అన్ అకాడమీ అద్భుతమైన విజయాలను నమోదు చేశారు. కేవలం ఏడాది క్రితమే అన్ అకాడమీ సెంటర్స్" మొదలయ్యాయి. అత్యంత తక్కువ వ్యవధిలోనే అద్భుతమైన విజయాలను సొంతం చేసుకున్నాయి అన్ అకాడమీ సెంటర్స్".

ఇంజనీరింగ్ చేయాలని కలలుకన్న విద్యార్థులకు అత్యున్నత స్థాయి నిపుణులతో విద్యను బోధిస్తూ... సరైన మార్గదర్శకత్వం అందిస్తూ తన అంకితభావాన్ని ఎప్పటికప్పుడు ప్రతిబింబిస్తూనే ఉంది అన్ అకాడమీ. దాని సాక్ష్యంగా ఎప్పటికప్పుడు అద్భుతమైన విజయాలను అందుకుంటూనే ఉంది. ఇప్పుడు కూడా అలాంటి ఫలితాలను పొందింది. టాప్ 100లో 11 ఆల్ ఇండియా ర్యాంక్లు (%ూ×=%) సాధించింది. తద్వారా, అన్ అకాడమీ తన విద్యార్థులకు అత్యంత కష్టంగా ఉండే ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షకు సిద్ధం చేయడంలో తన నైపుణ్యాన్ని ప్రదర్శించింది.

జేఈఈ అడ్వాన్స" డ్ 2023 పరీక్షలో 5 అన్ అకాడమీ విద్యార్థులు జోనల్ టాపర్లుగా మెరిశారు. అనే అకాడమీ విద్యార్థి దేశాంక్ ప్రతాప్ అద్భుతమైన ప్రదర్శన ద్వారా ఐఐటీ ఢిల్లీ జోన్లో అత్యుత్తమ ఆల్ ఇండియా ర్యాంక్ అయినటువంటి 22 మరియు జోనల్ ర్యాంక్ 5ని సాధించాడు. ఇతర విద్యార్థుల్లో ధృవ్ జైన్ ఆల్ ఇండియా ర్యాంక్ 36 మరియు ఐఐటీ ఖరగ్పూర్ జోన్లో ర్యాంక్ 1 సాధించాడు. అదే జోన్ లో ఆల్ ఇండియా ర్యాంక్ 42 మరియు ఖరగ్ పూర్ జోన్ లో ర్యాంక్ 3 సాధిచాడు శివాంష కుమార్. నిపున్ గోయల్ ఆల్ ఇండియా ర్యాంక్ 40, అబి జైన్ ఆల్ ఇండియా ర్యాంక్ 58 సాధించారు.

# అమ్మవారికి ఎమ్మెల్యే గంటా ప్రత్యేక పూజలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 54వ వార్డు కంచరపాలెంలో గల శ్రీశ్రీశ్రీ పైడిమాంబ అమ్మవారి గ్రామ దేవత పండుగ మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇన్చార్జి విజయబాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కార్తీక్ కుట్టా, రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి సనపల వరప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొయిలాడ వెంకటేశ్, జిల్లా పార్టీ కార్యదర్శి బొడ్డుపల్లి లలిత 14వ వార్డు ప్రెసిడెంట్ గొంప ధర్మారావు 54వ వార్డు సెక్రటరీ శేఖర్, 49వ వార్డు సెక్రటరీ వాసు, మాధవరావు, స్రవంతి మరియు కార్యకర్తల అభిమానులు.

# సహకార సంఘాలను బలోపేతం చేయాలి



**విజయనగరం:** జిల్లాలోని సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వ శాఖలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. జిల్లా సహకార అభివృద్ధి కమిటీ (డిసిడిసి) తొలి సమావేశం మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సహకార సంఘాల కార్యకలాపాలను విస్తృతం చేసి, వాటి ఆదాయం పెంచేందుకు తగిన ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. కొన్ని సంఘాల కార్యకలాపాలు నామమాత్రంగా ఉన్నాయని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సౌకర్యాలను వినియోగించుకొని వాటి పరిధి పెంచాలని సూచించారు. ఆయా సంఘాల దృక్పథంలో మార్పును తీసుకువచ్చి, ఇతర రంగాలవైపు అడుగుపెట్టేలా నడిపించాలని కోరారు. ముఖ్యంగా సేవా రంగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని, వాటిని వినియోగించుకోవాలని సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో ఏర్పాటైన సహకార సంఘాల కార్యకలాపాలపై ఆరా తీశారు. ఆయా సంఘాలను బలోపేతం చేయడానికి, నెలరోజుల్లో తగిన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా సహకార అధికారి పి.రమేష్ మాట్లాడుతూ, దేశంలో సహకార రంగాన్ని బలోపేతం చేసేందుకు 2021లో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సహకార శాఖను ఏర్పాటు చేసిందన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రకాల సహకార సంఘాలు సుమారుగా 5 లక్షలు వరకు ఉన్నాయని, వీటన్నిటి వివరాలను ఎన్‌సిడిబిలో పొందుపరచమని ప్రభుత్వం ఆదేశించిందని వివరించారు. దీనిలో భాగంగా తొలివిడతగా పిఏసిఎస్‌లు, మత్స్య, డెయిరీ రంగంలోని సహకార సంఘాలను ఆన్‌లైన్లో నమోదు చేయడం పూర్తి అయ్యిందని, మిగిలినవాటిని కూడా త్వరలో ఆన్‌లైన్ చేస్తామని చెప్పారు. జిల్లాలో ప్రస్తుతం ఎపి కోపరేటివ్ సొసైటీ చట్టం-1964 ప్రకారం నమోదైన సంఘాలు 454, ఎపి ఎంఏసిఎస్ యాక్ట్-1995 ప్రకారం నమోదైన సంఘాలు 1784 ఉన్నాయని తెలిపారు. వివిధ సహకార సంఘాలు, వాటి కార్యకలాపాలు, ప్రస్తుత వాటి స్థితిగతులను రమేష్ వివరించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, డిసిసిబి సిఇఓ జనార్ధన, డిపిఓ శ్రీధర్ రాజా, జిల్లా వ్యవసాయాధికారి తారకరామారావు, పశు సంవర్ధకశాఖ జెడి విశ్వేశ్వర్రావు, మత్స్యశాఖ డిడి నిర్మలా కుమారి, ఐసిడిఎస్ పిడి శాంతకుమారి, పంచాయితీరాజ్ ఎస్ఇ బిఎస్ఆర్ గుప్త, మత్స్యకార ఫెడరేషన్ ప్రతినిధి బర్రి చిన్నప్పన్న, నాబార్డ్ డిడిఎం నాగార్జున, పరిశ్రమలశాఖ డిడి నాగేశ్వర్రావు, ఎక్సైజ్ సూపరింటిండెంట్ వి.సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేట నియోజకవర్గంలో రైజ్ అమలుకు చర్యలు తీసుకోవాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** విద్యార్థుల్లో ఇంగ్లిష్ భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉద్దేశించిన రడీనెస్ ఇనీషియేటివ్ ఫర్ సిచ్యుయేషనల్ ఇంగ్లిష్ (రైజ్) కార్యక్రమాన్ని జగ్గంపేట నియోజకవర్గంలో అమలుచేసేందుకు చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కోర్టుహాల్‌లో రైజ్ కార్యక్రమంపై కలెక్టర్ కృతికా శుక్లా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతేడాది ఆగస్టు 1వ తేదీన తుని నియోజక వర్గంలోని పాఠశాలల్లో రైజ్ ప్రాజెక్టును ప్రారంభించామని.. తర్వాత దశల వారీగా కాకినాడ అర్బన్, కాకినాడ రూరల్, పిఠాపురం నియోజకవర్గాల్లోని పాఠశాలల్లో అమలు చేసినట్లు తెలిపారు. సరళీకృత విధానాల ద్వారా ఇంగ్లిష్ స్పీకింగ్ నైపుణ్యాలను పెంపొందించే రైజ్ కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తున్నందున త్వరలో జగ్గంపేట నియోజకవర్గంలోనూ కార్యక్రమాన్ని అమలుచేసేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. విద్యార్థులకు అందించేందుకు ప్రత్యేకంగా నిపుణులు రూపొందించిన రైజ్ మాడ్యూల్ పుస్తకాలను సిద్ధం చేయాలన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలోని జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి మండలాల్లో కూడా రైజ్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలుచేసేందుకు అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. ఎస్ఎస్‌సీ ఫలితాల ఆధారంగా గుర్తించిన పాఠశాల ల విద్యార్థుల్లో గణిత నైపుణ్యాలను కూడా పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు. సమావేశంలో డీఈవో కేఎన్‌వీఎస్ అన్నపూర్ణ, రైజ్ కార్యక్రమ కోఆర్డినేటర్ జీవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత ప్లాస్టిక్ కలిగి ఉంటే చర్యలు తప్పవు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నిషేధిత ప్లాస్టిక్ కలిగి ఉంటే చర్యలు తప్పవని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు ఆధ్వర్యంలో నగరంలో పది ప్రత్యేక బృందాలు ద్వారా నిషేధిత ప్లాస్టిక్ పై ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం గత రెండు వారాల నుండి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రత్యేక బృందాలు ద్వారా మంగళవారం ఒక్కరోజే 35 దుకాణాల నుండి 191.6 కేజీల నిషేధిత ప్లాస్టిక్ తో పాటు రూ.69,800/- అపరాధ రుసుం వసూలు చేశామన్నారు. గత రెండు వారాల నుండి ఇప్పటివరకు ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వారా రూ.11,52,600/- వసూల్ చేసామన్నారు. నగర పర్యావరణ పరిరక్షణ దృష్టిలో పెట్టుకొని నిషేధిత ప్లాస్టిక్ ను వినియోగించరాదని, భావితరాల వారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అపరాధ రుసుం వసూలు చేయడమే ముఖ్యం కాదని నగర పరిశుభ్రతకే ప్రాధాన్యత ఇస్తున్నామని అందుకు అందరూ తోడ్పాటు అందించాలని కోరారు. నిషేధిత ప్లాస్టిక్ పై అవగాహన కల్పిస్తున్నప్పటికీ పెడచెవిని పెట్టిన వినియోగదారులు, వ్యాపారస్తుల నుండి భారీ స్థాయిలో అపరాధ రుసుముతో పాటు చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఆర్ఐఎన్ఎల్‌లో అత్యంత వైభవంగా, సంప్రదాయబద్ధంగా సాగిన రథయాత్ర



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆర్ఐఎన్ఎల్ యొక్క ఉక్కునగరం టౌన్‌షిప్‌లో ఈ రోజు "జై జగన్నాథ్" నినాదాలతో మారుమోగింది

డికె మొహంతి, ఆర్ఐఎన్ఎల్-విఎస్‌పి డైరెక్టర్ (కమర్షియల్), అంజు మొహంతితో కలిసి, రథయాత్ర సందర్భంగా భగవాన్ జగన్నాథుడిని రథంపైకి ఆహ్వానించారు. మహా రాజు సంప్రదాయ దుస్తులను ధరించి, డి.కె.మొహంతి బంగారు చీపురుతో రథాన్ని ఊడ్చే "ఛెరపన్హార"ను సంప్రదాయబద్ధంగా జరిపారు.

భగవాన్ జగన్నాథుడు, బలభద్రుడు మరియు దేవి సుభద్ర యొక్క అత్యంత పవిత్రమైన పండుగ రథయాత్ర, భక్తుల "జై జగన్నాథ" నినాదాల మధ్య మరియుమృదంగం, తాళాలు మరియు శంఖాల వాద్యాల మధ్య సాంప్రదాయ ఉత్సాహంతో మరియు ఉల్లాసంగా ఉక్కునగరంలో జరుపుకున్నారు.

పెద్ద సంఖ్యలో భక్తులు ఉక్కునగరం వీధుల్లో రథాన్ని లాగారు. స్వామివారి రథయాత్ర మార్గంలో భక్తులు భజనలు, నృత్యాలు చేశారు.

పలువురు అధికారులు, ఉక్కునగరం వాసులు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు జగన్నాథునికి పూజలు చేశారు.

ఈ పండుగ ఆధ్యాత్మిక, సాంస్కృతిక మరియు సామాజిక కార్యక్రమాల మిశ్రమం, చివరి రోజు సమారాధనతో ముగుస్తుంది.



# కన్నుల పండువగా సీతారామకళ్యాణం



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం శ్రీమద్రామాయణ ప్రాంగణం శ్రీరామనారాయణంలో సీతారాములకు కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం దేవాలయం అర్చకులు చాణక్య, శ్రీ హర్ష ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ సీతారాములకు స్నపనము, పంచామృతాభిషేకాలు గావించారు. అనంతరం వేదమంత్రాల నడుమ అంగరంగ వైభవంగా కళ్యాణం జరిగింది. ఈ ఉత్సవంలో ఎన్‌సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

# నేడే యోగా డే

**విజయనగరం:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం లో యోగ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయుష్ వైద్యులు డా.వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6.30 గంటల నుండి 8 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజలంతా ఆహ్వానితులేనని, పెద్ద సంఖ్య లో హాజరై యోగా నిపుణుల సూచనల తో తమ ఆరోగ్యాలను మెరుగుపరచుకో వచ్చునని తెలిపారు.

## డీజీపీ రాజేంద్ర నాథ్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మంగళవారం ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ గారు ఆంధ్రప్రదేశ్ పోలీస్ బాస్ రాజేంద్ర నాథ్ రెడ్డిని మంగళగిరి లో కలిసి విశాఖ లో ఇటీవల చోటు చేసుకున్న పలు విషయాలను డీజీపీ దృష్టికి తీసుకువెళ్లారు. విశాఖ బ్రాండ్ ఇమేజిని దెబ్బ తీసే విధంగా పలు అంశాలను ముడిపెడుతూ పలువురు రాజకీయ నాయకులు ప్రవర్తిస్తున్నారనీ తెలిపారు.గౌరవ ముఖ్యమంత్రివర్యులు విశాఖ లో మునిపెన్నడు లేని విధంగా అద్భుతమైన, సుందరమైన నగరంగా విశాఖ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో స్వార్థ ప్రయోజనాల కోసం సంబంధం లేని అంశాలను ప్రభుత్వం పై నెట్టే ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

ప్రశాంతమైన , సుందరమైన విశాఖ నగరంలో దేశ ,విదేశాల ప్రజలు సైతం విశాఖ లో నివస్తున్న విషయాన్ని డీజీపీ గారికి వివరించారు. రాష్ట్రంలో ఏ మూల ఏమి జరిగినా విశాఖ నగరానికి ముడిపెట్టడం శోచనీయమని అన్నారు. ఈ సందర్భంగా విశాఖ లో పోలీస్ వ్యవస్థ పటిష్టంగా వుందని, తప్పుడు ఆరోపణలు చేస్తూ, స్వప్రయోజనం కొరకు పనిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# కాపులను జగన్ కు తాకట్టు పెట్టారు

జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను విమర్శిస్తూ కాపు నేత ముద్రగడ పద్మనాభం రాసిన లేఖ ఏపీ రాజకీయాల్లోనే కాక, కాపు సామాజికవర్గంలో కూడా కలకలం రేపుతోంది. కాపు నేతలు రెండుగా విడిపోయి విమర్శలు చేసుకుంటున్న పరిస్థితి నెలకొంది. కొందరు నేతలు ముద్రగడను సమర్థిస్తుండగా, మరికొందరు పవన్ కు మద్దతుగా మాట్లాడుతున్నారు. తాజాగా సీనియర్ రాజకీయవేత్త, కాపు సామాజికవర్గానికి చెందిన హరిరామజోగయ్య స్పందిస్తూ... ముద్రగడపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పవన్ కు ముద్రగడ రాసిన లేఖపై మండిపడ్డారు.

ఇంతకాలం ముద్రగడపై తనకున్న సదభిప్రాయం ఈ రోజుతో పోయిందని హరిరామజోగయ్య అన్నారు. పదవుల కోసం కాపు సామాజికవర్గాన్ని జగన్ కు తాకట్టు పెట్టేందుకు సిద్ధమయ్యారని విమర్శించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ముద్రగడ కాపు ఉద్యమాన్ని నడిపారనే విషయం అర్థమయిందని చెప్పారు. కాపు ఉద్యమాన్ని గంగలో కలిపేశారని దుయ్యబట్టారు. వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డికి ముద్రగడ మద్దతునివ్వడం సిగ్గుచేటని అన్నారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345
8247526179

# వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో వ్యవసాయం అంటే పండుగ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తమది రైతు సంక్షేమ ప్రభుత్వం అని, తమ హయాంలో వ్యవసాయం చేయడం అంటే పండుగ చేసుకోవడంలాంటిదని రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు అన్నారు. సింగుపురంలో రైతు రూ.26.80 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రారంభించారు. రైతులకు ఖరీఫ్ సీజన్ 2023 రాయితీపై విత్తనాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి ధర్మాన మాట్లాడుతూ..రైతులకు ఎన్ని సహాయ సహకారాలు అందించిన తక్కువే. దేశంలో ఏ రాష్ట్రం కూడా మన వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేస్తున్న విధంగా ఎక్కడా సహాయం చేయడం లేదు. వ్యవసాయదారులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం మనది. వారిని లాభాల బాట పట్టించేందుకు ఆర్థికంగా పెద్ద ఎత్తున సహాయం చేస్తున్న ప్రభుత్వం మనది. సాగుదారులకు ప్రభుత్వం చేస్తున్న సహకారం గుర్తించి అండగా ఉండాలి. మేలు చేసే ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలి.

వైఎస్సార్ కాంగ్రెస్ అధికారం చేపట్టిన తరువాత ఈ నాలుగేళ్లలో గతంలో ఏ ప్రభుత్వాలు చేయనన్ని పనులు చేస్తున్నాము. గ్రామంలోనే అని కార్యాలయాలూ ఏర్పాటు చేశాం. పరిపాలనను మరింత చేరువ చేస్తూ గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి,బలోపేతం చేశాం. గతం ప్రభుత్వం హయాంలో జన్మ భూమి కమిటీ సభ్యులు చెప్పిన వారికే ఎరువులు అందేవి. కానీ ఈరోజు ఆ పరిస్థితి లేదు. అందరికీ రైతులకు మీ ఇంటి దగ్గరే ఎరువులు అందిస్తున్నాము. మధ్యవర్తి ప్రమేయం లేకుండా పంట కొనుగోలు చేస్తున్నాము. రైతులకు ఏంతో ప్రయోజన కారణమైన పనులు చేపట్టాం.

200 కోట్ల రూపాయలు ఖర్చు చేసి, గొట్ట బ్యారేజ్ దగ్గర లిఫ్ట్ ఏర్పాటు చేస్తున్నాం, వంశధార గొట్టా బ్యారేజీ దగ్గర ఎత్తిపోతల పథకం పూర్తి అయితే మండు వేసవిలో కూడా నీరు అందిస్తాం. దీంతో గ్రామాల్లో పారుతున్న గెడ్డలు ఎండిపోవు. రానున్న రోజుల్లో రైతులకు మహర్దశ పట్టనుంది. ఇక అంపోలు వ్యవసాయదారులకు సంబంధించిన లాబ్ ఏర్పాటు చేస్తున్నాం. వ్యవసాయ దండగ, ఉచితంగా కరెంట్ ఇవ్వలేం అన్నది ఆ రోజు విపక్ష నేత చంద్రబాబు. మరి ఈ రోజు ఉచితంగా కరెంట్ ఇస్తున్నాం.. వ్యవసాయ రంగం కోసం గొప్ప గొప్ప ఆలోచన చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ ఒక్కరే.చిన్న చిన్న విషయాలు కూడా గమనించి, ఏం చేస్తే మంచి జరుగుతుందో ఆలోచనా చేస్తున్న ఏకైక సీఎం జగన్.. అని మంత్రి ప్రసాదరావు పేర్కొన్నారు.

జిల్లా రైతు విభాగం అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు, ఎంపిపిలు అంబటి నిర్మల శ్రీనివాస్, గోండు రఘురాం, జడ్పీటిసి రూప్పా దివ్య, సర్పంచ్ గుండ ఆదిత్య నాయుడు, ఎఎంసి చైర్మన్ ముకళ్ల తాత బాబు, ఎంపిటిసిలు బగ్గ అప్పారావు, నక్క శంకర్, మాజీ సర్పంచ్ గుండ మోహన్ రావు, అరవల రామ కృష్ణ, చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కళ సాంస్కృతిక సమాజ్ ద్వారా రథయాత్ర 2023 వేడుక



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉత్కళ సాంస్కృతిక సమాజ్ విశాఖపట్నం నగరంలోని ప్రధాన సామాజిక-సాంస్కృతిక సంస్థ 20.06.23 సాయంత్రం ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రథయాత్రను పూరీలో జరుపుకుంటున్న రోజుల్లో మతపరమైన ఉత్సాహంతో, ఉల్లాసంగా రథయాత్రను నేడు జరుపుకుంది.

గర్భగుడి నుంచి దేవతామూర్తులను రథంపైకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమానికి హాజరైన డివిజనల్ రైల్వే మేనేజర్ అనుప్సత్పతిచే పెహందీ బిజె అనే ఆచారంలో, వాల్టెయిర్ డివిజన్ ఈస్ట్ కోస్ట్ రైల్వేస్ యొక్క అసిస్టెంట్ డివిజనల్ రైల్వే మేనేజర్ మనోజ్ కుమార్ సాహూ, మాజీ చీఫ్ కమిషనర్ పి కె డాష్ మరియు ఆదాయపు పన్ను కమిషనర్ రాజీవ్ సింగ్‌కు ఆలయ కార్యవర్గ సభ్యులు స్వాగతం పలికారు. దేవతలు ఉన్న రథ వేదికను సమాజ్ అధ్యక్షుడు శ్రీ జె కె నాయక్ చేత ఛెరా పహన్రా అని పిలవబడే ఆసీనులను భక్తులు సంకీర్తన మరియు శంఖం, తాళాల వాయిద్యాల మధ్య రథాన్ని . ఈ కార్యక్రమానికి జైపూర్ మయాంక్ దేవి రాజమాత హాజరయ్యారు. చిల్డ్రన్స్ఏరీనా, మిలీనియంబంక్, ఆంధ్రా యూనివర్సిటీ ఔట్ గేట్, వుడా పార్క్, శాంతి ఆశ్రమం మీదుగా లాసన్స్ బే కాలనీ వద్ద ఉన్న మేనత్త స్థలం వరకు ఊరేగింపు సాగింది. దేవతలు 28 జూన్ 2023 వరకు గుండిచా ఆలయంలో ఉంటారు మరియు ఆ రోజున బహుద యాత్ర అని పిలువబడే ప్రధాన ఆలయానికి తిరిగి వస్తారు. ప్రెసిడెంట్ శ్రీ నాయక్‌తో సహా వివిధ బృందాలు రైల్వే, వైద్యులు, నేవల్ డాక్‌యార్డ్, బ్యాంకర్లు, మార్వాడీసమాజ్ ద్వారా దేవతలకు అన్నప్రసాదాన్ని అందజేస్తారు. ఖాజా, లడ్డూ, మల్పువా వంటి పొడి ప్రసాదాలు కూడా భక్తులకు అందుబాటులో వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నందుకు సమాజ్ ప్రధాన కార్యదర్శి శ్రీ బిమల్ కుమార్ మహంత ధన్యవాదాలు తెలిపారు.

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8186030813,
7981904385

## పాఠకులకు హెచ్చరిక

విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్సర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సెల్: 8186030813

# జగనన్న ఇళ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇవ్వండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లిలో జగనన్న ఇళ్ల కాలనీ నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అధికారులను ఆదేశించారు. అనకాపల్లి మండల ప్రజా పరిషత్ ఎనిమిదవ సర్వసభ్య సమావేశం ఎంపీపీ గొర్లి సూరిబాబు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ 5,063 జగనన్న ఇళ్ల నిర్మాణానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలలో కానీ, లబ్ధిదారుల సొంత స్థలాల్లో నిర్మించే ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. ప్రతి ఇంటి నిర్మాణానికి లక్షా ఎనభై వేల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని అవసరమైతే 20వేల రూపాయలు అడ్వాన్స్ గా కూడా మంజూరు చేయనున్నామని మంత్రి తెలియజేశారు. సొంత స్థలాలలో ఇళ్లు నిర్మించుకోదలచిన వారికి ఎల్పీసీలు పెండింగ్లో ఉంటే వాటిని కూడా త్వరలోనే మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అర్హత ఉండి ఇళ్ల పట్టాలు రాని వారిని గుర్తించి, 90 రోజుల్లోగావారికి పట్టాలు అందేలా చూడాలని మంత్రి అధికారులకు సూచించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సచివాలయానికి అభివృద్ధి కార్యక్రమాల కోసం 20 లక్షలు మంజూరు చేస్తున్నామని, ఆ మొత్తానికి సంబంధించి చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలని అమర్నాథ్ ఆదేశించారు. ఇప్పటికే పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులను 100 శాతం మంజూరు చేసామని ఆయన తెలియజేశారు. ఈనెల 23వ తేదీ నుంచి జగనన్న సురక్ష పథకం అమలులోకి రాబోతుందని, వాలంటీర్లు సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హత ఉండి పథకాలు అందని వారి జాబితాలు తయారు చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. జల జీవన్ మిషన్ కింద ఇప్పటికే నియోజకవర్గంలో 24,212 ఇళ్లకు వ్యక్తిగత కుళాయిలు మంజూరు చేసామని మంత్రి అమర్నాథ్ చెప్పారు. ఇప్పటికే ఈ పథకంలో భాగంగా 21.5 కోట్ల రూపాయల పనులను చేపడుతున్నామని ఇందులో 10.5 కోట్ల రూపాయల పనులు టెండర్ల స్థాయిలో ఉన్నాయని ఆయన చెప్పారు.

ఇదిలా ఉండగా మండలంలోని అన్ని అంగన్వాడీ సెంటర్లలో టీవీలు ఏర్పాటు చేసేందుకు సమావేశం నిర్ణయించింది. ఇందుకోసం 20 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు మంత్రి చెప్పారు. మండలంలోని అంగన్వాడీ సెంటర్లలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు 1.30 కోట్ల రూపాయలు కేటాయించామని మంత్రి అమర్నాథ్ వివరించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బివి సత్యవతి, అధికారులు తదితరులు పాల్గొన్నారు

**ఉద్యోగుల గైర్హాజరు పై మంత్రి ఆగ్రహం**

ఇదిలా ఉండగా మంగళవారం జరిగిన మండల ప్రజా పరిషత్ సమావేశానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు గైర్హాజరు కావడం పట్ల మంత్రి అమర్నాథ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరందరికీ మెమోలు చేయాలని అధికారులను ఆదేశించారు.







## పిఠాపురం కాలనీ సమాచారం

త్వరలో వెలువడనున్న పిఠాపురం కాలనీ సమాచారం ప్రత్యేక సంచికలో స్థానికంగా ఉన్న దుకాణదారులు, విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, హోటళ్లు, వైద్యులు, న్యాయవాదులు, ఆసుపత్రులు, పురోహితులు, దేవాలయాలు, సంగీత పాఠశాలలు తదితర వివరములు అందించబడతాయి. ఈ సమాచారం పూర్తిగా ఉచితంగా ప్రచురించబడుతుంది.

మీ సంస్థకు లేదా దుకాణానికి సంబంధించిన వివరములు నమోదు చేసుకునేందుకు వాట్సాప్ ద్వారా 7013785256 నెంబరుకు మీ వివరములు/విజిటింగ్ కార్డు పంపించండి. ఈ ప్రత్యేక సంచికలో ప్రకటనల కొరకు మరియు ప్రతీరోజు పత్రిక కొరకు సుధాకర్ సెల్: 7981904385, తులసీరామ్: సెల్: 8186030813 నెంబర్లకు సంప్రదించండి.

విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రిక,
9-3-16, పిఠాపురం కాలనీ, విశాఖపట్నం-530003
ఫోన్ : 9393949345




# జూలై1 నుంచి ఓటర్ల వెరిఫికేషన్



**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జూలై1 నుంచి ఓటర్ల జాబితా వెరిఫికేషన్ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఓటర్ల జాబితా వెరిఫికేషన్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూలై1వ తేదీ నుంచి బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్ల జాబితాను తనిఖీ చేస్తారని తెలిపారు. దీనికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. ఈ పరిశీలనలో అధికారులు పక్షపాతంతో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలను కచ్చితంగా పాటించాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశానికి జాయింట్ ఎం నవీన్, ఇంచార్జ్ డిఆర్ఓ పి. మురళీ కృష్ణ, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, రాజకీయ పార్టీల నుంచి వైసిపీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శిమ్మ రాజశేఖర్, టీడీపీ ప్రతినిధి పీఎంజె బాబు, సిపీఎం జిల్లా కార్యదర్శి దుప్పల గోవిందరావు మాత్రమే హాజరయ్యారు.

## 26వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె.కె రాజు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉత్తర నియోజకవర్గం 26వార్డులో 1086129 సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో లి20లక్షల రూపాయల వ్యయంతోలి రామకృష్ణ నగర్,లలితా నగర్ ప్రాంతాల్లో సీసీ డ్రైన్లు నిర్మాణంకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమం 26వార్డు ఇంచార్జ్,మహిళా విభాగం జోనల్ ఇంచార్జ్ పీలా వెంకటలక్ష్మీ గారు ఆధ్వర్యంలో మంగళవీధి జంక్షన్లో జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ లిశ్రీ కె.కె రాజు గారులి పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, AE



శ్రీరామూర్తి, డైరెక్టర్ పాండవ శ్రీను,సీనియర్ నాయకులు గంద్రేటి ఉగాది, అమ్మాజీ, శేషు, హరికృష్ణ, ఫరూకి, రోయ్, పాల్, తరుణ్, సంతోష్,కనక,లలిత కుమారి,రామా దేవి, సుశీల, సచివాలయం సిబ్బంది, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8186030813.